AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
సంపుటి : 15
సంచిక : 221
మంగళవారం 10, జూన్ 2025
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews akshithatelugudaily

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
#109 1st Floor, Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
E-mail: aknrstek2021@gmail.com
Data Science/AI | Agents-AI | Service Now
Data analytics/Ai | Agentic-AI | SAP FI/CO
Gen-AI | SQL DBA / Power Bi | Devops, AWS, Azure

# హస్తినకు రేవంత్

మంత్రివర్గ విస్తరణ చేసినా వారికి శాఖల కేటాయింపు కోసం మరోమారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దలను కలువనున్నారు. సొంతంగా శాఖల కేటాయింపు చేసుకునే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రులకు లేదు. అందుకే రాహుల్ బృందాన్ని కలిసి చర్చించాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపుపై ఆయన అధిష్ఠానంతో చర్చించనున్నట్లు సమాచారం. ఇందుకోసం సిఎం ఢిల్లీ పర్యటన అనివార్యం అయ్యింది. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది.

- కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు
- శాఖల పునర్వ్యవస్తీకరణ కూడా చేపట్టే అవకాశం
- అసమ్మతి రాగాన్ని అధిష్ఠానం ముందుంచే యత్నం
- అధిష్టానం పెద్దల అనుమతి కోసమే

వివరాలు 2లో..





వివరాలు 2లో..

## ఆధారాలన్నీ సమర్పించా

- కేబినేట్ ఆమోదంతోనే నిర్మాణం
- సిడబ్ల్యూసి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు
- సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం
- అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ
- కమిషన్ ముందు హరీష్ రావు వాంఙ్మూలం
- ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి

మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారని హరీష్ రావు తెలిపారు.



8

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు విచారణ

విచారణను రికార్డు చేసిన సిట్ అధికారులు
ట్యాపింగ్‌తో సంబంధం లేదని వెల్లడించినట్లు సమాచారం

## సిఎం పదవిని తాకట్టు పెట్టిన రేవంత్

రాహుల్, రేవంత్ మాటలను నమ్మి మోసపోయిన జనం
బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు

వార్త 4లో



## మల్‌రెడ్డికి బుజ్జగింపులు

పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

8






## ప్రభాకర్‌రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

ఎందరో కార్యకర్తల ఉసురు పోసుకున్న దుర్మార్గుడు...
జడ్జిలతో సహా ఎందరో ఫోన్లు ట్యాప్ చేసిన నీచుడు
ప్రభాకర్ రావుకు అమెరికాలో కేసీఆర్ కుటుంబం కౌన్సెలింగ్..
కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్

2



## ఆర్టీసిని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్‌దే

2



శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా నియమితులైన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే రామచంద్ర నాయక్.



కొత్తగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసిన అడ్లూరి లక్ష్మణ్.

# ప్రభాకర్‌రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

## ఎందరో కార్యకర్తల ఉసురు పోసుకున్న దుర్మార్గుడు

## జడ్జిలతో సహా ఎందరో ఫోన్లు ట్యాప్ చేసిన నీచుడు

## ప్రభాకర్ రావుకు అమెరికాలో కేసీఆర్ కుటుంబం కౌన్సెలింగ్

## కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసు కూడా గట్టెక్కడం లేదు

## కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిం దని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగి పోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబంతో అమెరికాలో కౌన్సిలింగ్ పూర్తయిందని అందుకే ఆయన లొంగిపోయారని చెప్పారు. కాంగ్రెస్, భాజపా, భారాస నేతల ఫోన్లు ట్యాప్ చేశారని విమర్శించారు. జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు అన్నారు. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాప్ చేసి ఏం చేశారు? ఆడియోలు ఎవరికి పంపారు? ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకొని ఎవరిని బెదిరించారు అన్న విషయాలు బయటకు రావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క అవినీతి కేసు విచారణ ముందుకు సాగలేదు. ప్రభాకర్‌రావు, సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డిపైనే కాదు...నాతోపాటు- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు, జడ్జీల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు ట్యాప్ చేసిన ఘనడు. ప్రభాకర్ రావు వల్ల అనేక మంది జీవితాలు నాశనమైనయ్. ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయ్. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు.. ఆయన వల్ల భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని కల్పించారు. ఎవరి ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్న బండి సంజయ్.. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు? ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు.. ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు? అన్నవి బహిర్గతం కావాలని బండి సంజయ్ అన్నారు. కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై కఠిన చర్యలు తీసుకోవాలని.. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని..18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో కూడా విచారణ ముందుకు సాగలేదని బండి విమర్శించారు. ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు విన్పించాలని, ప్రభాకర్ రావు సహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ అభిప్రాయ పడ్డారు. ఇలా ఉండగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల ఫోన్లు టాప్ చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్ రావు వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది. ఫోన్ ట్యాపింగ్‌లో ప్రణీత్‌కు అండగా ఉన్నారంటున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి చాలా కాలం అక్కడే ఉండిపోయారు. ఇప్పుడు సుప్రీం ఆదేశాలతో హైదరాబాద్ వచ్చి సిట్ విచారణకు హాజ రయ్యారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాను సమాచారాన్ని ధ్వంసం చేశానని ప్రణీత్‌రావు వెల్లడించిన సంగతి తెలిసిందే. కాగా, 2018 నుంచే తెలంగాణలో అక్రమ ట్యాపింగ్ దందా మొదలైనట్లు పోలీసులు గుర్తించారు. కాగా, మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు బంధువే ప్రణీత్ రావు. ప్రణీత్ కెరీర్‌లో అడుగడుగునా ప్రభాకర్ రావు అండగా ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రభాకర్ రావు నల్గొండ ఎస్పీగా ఉన్నప్పుడే ప్రణీత్ ప్రొబేషన్ క్లియరెన్స్ అయ్యింది. అలాగే.. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్ కాగానే.. ప్రణీత్‌కు ఎస్ఐబీలో పోస్టింగ్ లభించింది. ఎస్ఐబీలో ఉన్న ఇతర ఇన్‌స్పెక్టర్లను కాదని ప్రణీత్‌ను వెనకేసుకొచ్చాని ప్రభాకర్‌పై ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే నిబంధనలకు విరుద్ధంగా ప్రణీత్‌కు డీఎస్పీగా ప్రమోషన్ ఇప్పించారని కూడా విమర్శలు వచ్చాయి.

# ఆర్టీసిని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్‌దే

## గత ప్రభుత్వం వదిలించుకోవాలని చూసింది

## సూర్యాపేటలో 45 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన భట్టి

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :

గతబిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని పూర్తిగా మూసేయాలని చూసారని, కానీ కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గత పాలకులు ఉంటే ఆర్టీసీ ఎప్పుడో కనుమరుగయ్యేదన్నారు. సూర్యాపేట ఆర్టీసీ డిపోలో 45 ఎలక్ట్రిక్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి భట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..మహాలక్ష్మీ పథకంలో ఆర్టీసీ గట్టెటెక్కిందన్నారు. కాలుష్య రహిత తెలంగాణ లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్టీసీకి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీని వదిలించుకుని ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్టీసీని కాపాడే ప్రయత్నం చేస్తుంది. ఓఆర్ఆర్ పరిధిలో 2,800 ఈవీ బస్సులను తీసుకొచ్చాం. రాష్ట్ర వ్యాప్తంగా ఈవీ బస్సులను దశల వారిగా ప్రవేశపెడతాం. మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా నడుపుతున్నాం. దేశంలో విజయవంతంగా నడిపిన రాష్ట్రం లేదు . 182 కోట్ల జీరో ఉచిత టిక్కెట్లు- ఇచ్చాం. 6088 కోట్ల రూపాయలు మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి చెల్లించాం. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీని ఆర్థికంగా పరిపుష్టి చేశాం. లేదంటే ఆర్టీసీకి ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి ఉండేది కాదని అన్నారు భట్టి విక్రమార్క. మహాలక్ష్మి పథకం పేరిట ఉచిత ప్రయాణంతో కొందరు ఆందోళన చెందారని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలు ఉచిత ప్రయాణం చేసినా ప్రభుత్వం ఆర్టిసికి డబ్బులు చెల్లించిందని అన్నారు. ఆర్టిసిలో ప్రయాణించిన మహిళలకు 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేసిందని తెలియజేశారు. ఆర్టిసికి ప్రభుత్వం రూ. 6,088 కోట్లు- చెల్లించిందని, ఆర్టిసి బస్సులు పూర్తి సామర్థంతో నడుస్తున్నాయని చెప్పారు. పూర్తి సామర్థంతో నడుస్తున్నందునే ఆర్టిసి నిలదొక్కుకుందని పేర్కొన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆర్టిసిని ఆధునీకరిస్తున్నామని, ప్రజా ప్రభుత్వం చొరవతోనే ఆర్టిసి లాభాల బాటతో నడుస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లేకపోతే ఆర్టిసి సంస్థ ఉండేది కాదని, హైదరాబాద్ ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఒఆర్ఆర్ లోపల 2,800 బ్యాటరీ బస్సులు తీసుకు వచ్చాం అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతి , సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ , ఎస్పీ నరసింహ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. బస్సులు ప్రారంభించిన తర్వాత బస్సులో మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రయాణించారు.

# హస్తినకు రేవంత్

## కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

## శాఖల పునర్వ్యవస్తీకరణ కూడా చేపట్టే అవకాశం

## అసమ్మతి రాగాన్ని అధిష్టానం ముందుంచే యత్నం

## అధిష్టానం పెద్దల అనుమతి కోసమే

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మంత్రివర్గ విస్తరణ చేసినా వారికి శాఖల కేటాయింపు కోసం మరోమారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దలను కలువనున్నారు. సొంతంగా శాఖల కేటాయింపు చేసుకునే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రులకు లేదు. అందుకే రాహుల్ బృందాన్ని కలిసి చర్చించాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపుపై ఆయన అధిష్టానంతో చర్చించనున్నట్లు సమాచారం. ఇందుకోసం సిఎం ఢిల్లీ పర్యటన అనివార్యం అయ్యింది. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై భారీ బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికి సంబంధించి సభల తేదీలను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనికితోడు మంత్రివర్గంలో చోటు కోసం యత్నించి విఫలం అయిన వారి నిరసనలపైనా చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకున్న ముగ్గురికి నేడో, రేపో శాఖలు కేటాయించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆదివారం పొద్దు పోయాక కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తారనే ప్రచారం సాగింది. సామాజిక మాధ్యమాల్లో వారికి ఏయే శాఖలు కేటాయిస్తారో కూడా ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం ఆయా మంత్రులకు శాఖల కేటాయింపుపై సోమవారం లేదా మంగళవారం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలనే కొత్తవారికి ఇచ్చే చాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా ఎవరికీ కేటాయించని శాఖలు చాలా ఉన్నాయి. అవన్నీ కూడా సీఎం వద్దే ఉన్నాయి. వాటిలో విద్య, పురపాలక, హోం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్, కమర్షియల్ ట్యాక్స్, పశుసంవర్ధకశాఖ, న్యాయ, కార్మిక, మైన్స్ అండ్ జియాలజీ, క్రీడలు యువజన శాఖతో పాటు- మరికొన్ని శాఖలు సీఎం వద్దనే ఉన్నాయి. కాగా గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్లు- కాంగ్రెస్ సీనియర్ నేతల్లో చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి తొలిదశ మంత్రివర్గ కూర్పు సమయంలో శాఖల కేటాయింపుపై హైకమాండ్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై చర్చ ఊపందుకుంది. దీనిపై అధిష్ఠానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చించనున్నారు. మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరగనున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రుల మార్పుపై ఏఐసీసీ అధిష్ఠానంతో సీఎం చర్చించనున్నట్లు- తెలుస్తోంది. మున్సిపల్, విద్యాశాఖ, ఇతర శాఖల కేటాయింపుల పైనా చర్చించే అవకాశముంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హోంశాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శ్రీధర్‌బాబుకు ఐటీతోపాటు ఇతర శాఖలు కేటాయించే అవకాశముంది. ఇదిలావుంటే ఏడాదిన్నర తరవాత విస్తరణతో కొందరు అలకబూనారు. వారిని కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరజాన్ బుజ్జగించారు. రాష్ట్రంలో పది ఉమ్మడి జిల్లాలకు మంత్రివర్గంలో స్థానం లేకుండా పోయిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి వాపోయారు. ఇప్పటివరకు స్థానం దక్కని ప్రతి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన జిల్లాలకే రెండు, మూడు మంత్రి పదవులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రానికే గుండెకాయలాంటి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించొద్దని, రాష్ట్ర జనాభాలో ఈ రెండు జిల్లాల్లోనే 47శాతం ఉన్నారని గుర్తుచేశారు. మంత్రిపదవి విషయంలో అధిష్ఠానం తన మొర వినలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రివర్గ విస్తరణ అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం మల్‌రెడ్డి నివాసానికి వచ్చి మంత్రి పదవి విషయంలో బుజ్జగించారు. మల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కార్యకర్తల డిమాండ్ మేరకే తాను మంత్రి పదవి అడుగుతున్నట్టు చెప్పా రు. కార్యకర్తలు లేకుండా తాము పనిచేయలేమని, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది తామేనని చెప్పారు. పార్టీ లైన్‌లోనే ఉండి పనిచేస్తానని తెలిపారు. అధిష్ఠానం పొరపాటు చేయవద్దని కోరినట్టు చెప్పారు. పార్టీలో కొత్తగా వచ్చినవారికి పదవులిస్తే ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలు బాధపడుతున్నారని తెలిపారు. అధిష్ఠానానికి తన గోడును చెప్పేందుకు అవకాశమివ్వాలని టీపీసీసీ అధ్యక్షుడిని కోరినట్టు తెలిపారు. మంత్రి పదవి విషయంలో రాహుల్‌గాంధీ ఏ నిర్ణయం తీసుకున్నా సమ్మతిస్తామని, పార్టీకి నష్టం జరుగుతున్నదని అధిష్ఠానం దృష్టికి తీసుకొచ్చినా దిద్దుబాటు చర్యలు తీసుకోవటం లేదని వాపోయారు.

# ఆధారాలన్నీ సమర్పించా

## కేబినేట్ ఆమోదంతోనే నిర్మాణం

## సిడబ్ల్యూసి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు

## సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం

## అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ

## కమిషన్ ముందు హరీష్ రావు వాంఙ్మూలం

## ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిషన్.. హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 45 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్‌కు అన్ని ఆధారాలు సమర్పించానని తెలిపారు. మిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపించారు. కమిషన్ ముందు జీవోలు, డాక్యుమెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశానని హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు? మంత్రుల సబ్ కమిటీ- ఏ అంశాలపై స్టడీ చేసింది? అని అడగ్గా రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని హరీష్ రావు తెలిపారు..సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ హరీష్ రావు ఉన్నారు.సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి... తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చాం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే... రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని,సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు.. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేక సార్లు భేటీ- అయ్యారు. వ్యాప్కాన్స్ సంస్త నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, కార్పొరేషణ్ ఏర్పాటు- కేబినెట్ అనుమతులపై హరీష్‌రావును కమిషన్ ప్రశ్నించింది.కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని, నోటి మాటలే కాదు.. ఆధారాలు కూడా సమర్పించానని చెప్పారు. కమిషన్ ఎదుట హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను 7 ప్యాకేజీలుగా విభజించి.. గతంలో పనులు చేశారని, తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని ప్రశ్నించారని, మహారాష్ట్రతో జరిపిన చర్చల మినిట్స్‌ను కూడా కమిషన్‌కు అందించానని హరీష్‌రావు తెలిపారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మాణానికి.. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని..ఈ క్రమంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య 5, 6 సమావేశాలు జరిగాయని, ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పినట్లు- చెప్పానన్నారు. కేసీఆర్ స్వయంగా ముంబై వెళ్లి అడిగినా ఆ ప్రభుత్వం ఒప్పుకోలేదని చెప్పినట్లు హరీష్‌రావు తెలిపారు. ప్రాజెక్టుకు రుణ సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, మంత్రి వర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని కమిషన్‌కు వివరించారు. కేంద్రప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి కాకుండా బడ్జెట్ నుంచి నిధులు ఎందుకు కేటాయించారని పీసీ ఘోష్ ప్రశ్నించారు. జలాశయాల నుంచి ఎత్తిపోసిన నీటి వివరాలను అడిగారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఇంజినీర్లు చూసుకునే అంశమని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్‌రావు వివరించారు. కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించా. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. తమ్మిడిహట్టి వద్దే కట్టడానికి అన్ని ప్రయత్నాలు చేశామని చెప్పాను. దీనిపై అనాడే అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కోరాం. మీకు మీరుగా నిర్ణయించుకొని పనులు ప్రారంభిస్తే ఖర్చు వృథాగా మారే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయి. కేసీఆరే స్వయంగా మహారాష్ట్ర వెళ్లి.. సీఎం ఫడణవీస్‌కు చెప్పే ప్రయత్నం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి.. భాజపా ప్రభుత్వం వస్తే.. మళ్లీ సంప్రదించాం. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని.. ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పాం. ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోనప్పుడు మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర సీఎం చెప్పారు. ఏడేళ్లు మహారాష్ట్ర, దిల్లీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా తమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ ఒప్పించడంతో తీవ్రంగా విఫలమయ్యారు. ఈ సమయంలోనే తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని సెంట్రల్ వాటర్ కమిషన్ రెండు లేఖలు రాసింది. నీటి లభ్యత తక్కువ ఉందని.. ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖలో పేర్కొంది. అందుకే ప్రాజెక్టు రీ డిజైన్ చేయాల్సి వచ్చింది. సీడబ్ల్యూసీ నుంచి వచ్చిన మూడు లేఖలు కమిషన్‌కు ఇచ్చాం అని హరీశ్‌రావు అన్నారు.





# సమిష్టి కృషితోనే బాల కార్మిక వ్యవస్థ నిర్మూలను సాధిస్తాం

## జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య




**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమిష్టికృషి, సమన్వవయంతో బాల కార్మికు వ్యవస్థ నిర్మూలన సాధ్య పడుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలమేరకు జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జూన్ 9 నుండి 15వరకు ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంపై సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమన్వయ సమావేశం జిల్లా సంక్షేమ అధికారి జే జయంతి అధ్యక్షతన నిర్వహించగా హాజరైన కలెక్టర్ ప్రావిణ్య గోడ పత్రికను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్ టీమ్ నిబంధనల ప్రకారం జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో, షాపుల్లో, ప్రమాదకర ప్రాంతాల్లో కార్మిక శాఖ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కార్మిక శాఖ,పద్నాలుగు సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం సంబంధిత యజమానులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని, పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాలల న్యాయ చట్టం ప్రకారం యజమానులపై కేసులు నమోదు చేయాలని అన్నారు. కార్యక్రమంలో డీ, సీ,ఎల్ ఏఎస్ వినిత,ఎన్సిఎల్పి పిడీ బుర్ర అశోక్ కుమార్, సీడబ్ల్యూసి సభ్యులు కజాంపురం దామోదర్, సందసాని రాజేంద్ర ప్రసాద్, డిసిపివో, ఎస్ ప్రవీణ్ కుమార్,వివిధ శాఖల్లో బాలల హక్కుల కోసం పనిచేస్తున్న, ఎస్ భాస్కర్,ఎస్ఐ పీ ఫిలిప్ రాజ్,ఎఫ్,ఎం,ఎం సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ,బత్తుల కరుణ, వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రతినిధులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట ప్రారంభించిన కార్పొరేటర్




**వరంగల్, అక్షిత బ్యూరో:**

మహా నగర పలక సంస్థ 25 వ.డివిజన్ పరిధిలోని మండి బజార్ నిజాంపూర్ లో ప్రభుత్వ ఉన్నత,ప్రాథమిక పాఠశాల ఇంతజార్ గంజ్ హైస్కూల్ లో వార్డు పెద్దలతో కలిసి ముఖ్య అతిథిగ 25.వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమన్ లు పాల్గొని బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.ఫీజుల భారం లేకుండా అనుభవం ఉన్న ఉపాధ్యాయుల చే విద్యా బోధన జరుగుతుందనికన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా హెచ్,ఎం మురళి,ఖమరసుల్తానా, ఉపాధ్యాయులు.అంగన్వాడీ సూపర్వైజర్ వెంకటేశ్వరి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జన్ను శ్యామ్, టీచర్లు పాల్గొన్నారు.

## వివిధ బిజెపి పార్టీ మోర్చాల నియామకం..



**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి..**

అమీన్పూర్ మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ అమీన్పూర్ బిజెపి మండల వివిధ మోర్చాల అధ్యక్షులను మరియు మండల కౌన్సిల్ నెంబర్స్ ను నియమించడం జరిగింది. నియమతులైన వారందరికీ నియమాక పత్రాలు అందజేయడం జరిగింది మహిళా మోర్చా మండల అధ్యక్షురాలుగా శాంతి దేవి. యువమోర్చా మండల అధ్యక్షురాలుగా ముత్యాల వెంకటేష్. కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా వీరాంజనేయులు. బిసి మోర్చా మండల అధ్యక్షులుగా మేయర్ ప్రసాద్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులుగా కట్ట గణేష్ . కౌన్సిల్ సభ్యులుగా పూనమిరెడ్డి. సుప్రజ. రాకేష్ సంతోష్ రెడ్డి. సుధాకర్ మొత్తం 45 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అని అన్నారు పార్టీ పదవులు పొందిన వారందరికీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యత తీసుకున్న వారందరూ ప్రజా సమస్యల పైన పోరాడుతూ ప్రజల సమస్యలు తీర్చే విధంగా పోరాటాలు చేస్తూ ప్రజల పక్షాన నిలబడాలని అన్నారు అదేవిధంగా బిజెపి పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని అన్నారు మీరందరూ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పనిచేస్తూ ప్రజల మెప్పు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలింగ్ సభ్యులు గంగుల అంజిరెడ్డి. సముద్రాల రాకేష్ మహిళా నాయకురాలు అనూష. కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల వెంటే ఉంటాం.. వి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కాంగ్రెస్ పార్టీకి జీ.హెచ్.ఎం.సి అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై పక్క ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని,డివిజన్ల పరిధిలో పెండింగులో ఉన్న పనులు సంబంధిత అధికారులతో కలిసి పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ సోమవారం రోజు నగర మేయర్ శ్రీమతి గద్వాల్ వినాయలక్ష్మి ని కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు,మాదాపూర్/హాఫీజ్



పెట్,కొండాపూర్ డివిజన్ పరిధిలోని స్మశానవాటికల అభివృద్ధి పనులు,మంజీర పైప్ లైన్ రోడ్డు,నల్లగండ్ల చెరువు అభివృద్ధి,నాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు .ఏ.రేవంత్ రెడ్డి , మంత్రివర్యులు.దుద్దిల శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ శ్రీమతి.గద్వాల్ విజయ లక్ష్మి నేతృత్వంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు నగర్ అభివృద్ధికి నిరంతరం చర్చిస్తూ,హైదరాబాద్ నాలుదిక్కుల చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నిరంతరం జోన్ పరిధిలో సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు..నిత్యం రద్దీగా ఉండే మంజీర రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని,ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను స్టాండింగ్ కమిటీలో చర్చించి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు

# ప్రభుత్వ పాఠశాలల్లో నే నాణ్యమైన విద్య,ఆర్థిక భారం లేని విద్య





## కార్పొరేటర్ కవిత, ఎం,ఈ,ఓ అశోక్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తద్వారా అనుభవం గల ఉపాధ్యాయులు చక్కటి పర్యావరణము విద్య బోధన క్రీడలు వంటి సౌకర్యాలు గల ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకొని ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించి ఆర్థిక ఇబ్బందులు అనవసరమైన టార్చర్ లేకుండా ఉండేందుకు మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వ విద్య ఎంతో శ్రేయస్కారమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని దేశాయిపేట ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత రాజు యాదవ్, వరంగల్ మండల విద్యాశాఖ అధికారి జి అశోక్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల అభివృద్ధి కోసం అనేక నిధులు విచ్చిస్తూ విద్యా బోధన పాఠ్యపుస్తకాల పంపిణీ దుస్తులు మధ్యాహ్న భోజనము ఇంకా విద్యలో వెనుకబడ్డ విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు ఉన్నత ఆశయాలు ఉన్నత విలువలతో కూడిన విద్యను అందిస్తూ ప్రభుత్వ విద్యలో అనేక మార్పులు తీసుకొచ్చిన తెలంగాణ ప్రభుత్వం ఘనీయమైన ప్రగతి సాధిస్తుందని కాబట్టి బడి ఈడు ఉన్న మీ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని దేశాయిపేట లో ఉన్న ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక అలాగే నెహ్రూ మెమోరియల్ లో ప్రాథమిక విద్య అందించేందుకు ప్రభుత్వమని చర్యలు తీసుకుంటుందని మౌలిక సదుపాయాల వసతులు ఏర్పాట్లలో ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. సామాజిక వేత్త డాక్టర్ పాలడుగుల సురేందర్ మాట్లాడుతూ అప్పులు సప్పులు చేసి ప్రైవేట్ విద్యకు పంపిస్తూ పిల్లలకు అనవసరకు భారం మోపుతూ వారి జీవితాన్ని నాలుగు గోడల మధ్యలో బంధించడం కన్నా ప్రభుత్వ పాఠశాలలో ఆర్థిక ఇబ్బందులు లేకుండా మంచి అనుభవం గల అర్హత గల ఉపాధ్యాయులచే బోధించే నాణ్యమైన ప్రభుత్వ విద్య విద్యార్థులకు మానసిక శారీర ఉల్లాసానికి క్రీడలతో పాటుగా ప్రత్యేక విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లల్ని చేర్పించాలని ఆర్థిక భారం నుంచి బయటపడేందుకు ఇది చక్కటి మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చక్రపాణి ఉపాధ్యాయులు నాగేల్లి సమ్మయ్య వ్యాయామ ఉపాధ్యాయుడు నిశాంత్ యాదవ్, సేవా వెల్ఫేర్ సొసైటీ ఐత ఉషా భాస్కర్, డివైజబుల్ సొసైటీ నిర్వాహకులు, ఆర్పీలు రజిత, ప్రేమలతా,రజినీ, మహిళా సంఘం నేతలు మధ్యాహ్న భోజన బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచడమే ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట లక్ష్యం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కన్నరావుపేట, నందిగామ గ్రామాలలో బడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాలల ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, టెస్ట్, నోట్ బుక్స్ ఉచితంగా అందిస్తూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను వీటి పట్ల అవగాహన కల్పించాలని, బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలన్నారు. పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్న దృష్ట్యా తరగతి గదులతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కన్నారావుపేట ప్రాథమిక పాఠశాలకు వెంటనే ప్రహరీ గోడ నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యులను ఆదేశించారు. ఈ సందర్భంగా నందిగామ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, కేంద్రం నిర్వహణకు సక్రమంగా లేనందున పాఠశాలలోని ఒక గదిని ఏర్పాటు చేసి అందులోకి మార్చాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి: కలెక్టర్ భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. కన్నారావుపేట, నందిగామలలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను కలెక్టర్ సందర్శించి దరఖాస్తు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమాల్లో డీఈవో జ్ఞానేశ్వర్, ఎం ఈ ఓ అనురాధ,

తహసిల్దార్, ప్రధానోపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విద్యా పరిరక్షణకై ఉద్యమించాలి..

### జస్టిస్ చంద్రకుమార్




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐ ఎఫ్ డి ఎస్) తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు మియాపూర్ ఎంఏ నగర్ ఆఫీసులో ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ తరగతులకు ప్రారంభ ఉపన్యాసకులుగా విచ్చేసినటువంటి జస్టిస్ చంద్ర కుమార్ గారు మాట్లాడుతూ.. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి తన రెండవసారి ప్రభుత్వ%శీ% ఏర్పడిన కాలంలోనే నరేంద్ర మోడీ విద్యారంగంలో కేంద్రీకరణ కార్పొరేటీకరణ, కషాయీకరణను వేగవంతం చేయడానికి నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి అందులో భాగంగా ఈ మధ్యకాలంలో ఎన్ టి ఏ లాంటి కేంద్రీకృత విధానాలకు ఆమోదముద్ర వేసి పేపర్ లీకేజీ కావడం, అమ్ముకోవడానికి ప్రోత్సహించడం వలన నీటి పరీక్ష రాసిన 24 లక్షలకు పైగా విద్యార్థులకు అన్యాయం చేశారు అని వారన్నారు. నేడు దేశంలో అనేక పోటీ పరీక్ష పత్రాలు లీకేజ్ అరికట్టడంలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వం విఫలయింది. 2014 కేంద్ర బడ్జెట్లో విద్యకు 6% నిధులు కేటాయిస్తే 2024 వరకు 2.5 శాతానికి తగ్గింది పాఠ్యాంశాల నుండి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని, పిరయాడిక్ టేబుల్స్ ని తీసివేయడం, మొగలుల చరిత్రను తొలగించడం లాంటి చర్యలు శాస్త్రీయ దృక్పదాన్ని హేతుబద్ధతను తుదమోటి%శీ%చడం జరుగుతున్నది. పాఠశాల విద్య పై 5౦3౦3౦4 పద్ధతిలో వ్యవస్థీకరించి పార్టీ ప్రణాళికలను పాఠశాల విద్య వ్యవస్థను ధ్వంసం చేస్తున్నారు. ఇటువంటి దుష్పరినామాలకు దారి తీసిన నూతన జాతీయ విద్యా విధానం మీద రాష్ట్ర ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం లేదు. నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడం ద్వారా ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి యొక్క వ్యక్తిగత వాదమైన మనువాదాన్నీ,విద్య కషాయికారణ అనే ఎజెండాలను అమలు చేసే దిశగా బలంగా పూనుకుంది కావున బిజెపి యొక్క మనువాద మత చాందస భావాలను వ్యతిరేకిస్తూ శాస్త్ర విద్యా విధానం కావాలని ప్రవేట్ యూనివర్సిటీల బిల్లులకు వ్యతిరేకంగా మరియు ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దుచేసి కామన్ స్కూల్ విద్యా విధానంపై అనేక పోరాటాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రజాపాలన పేరు మీద గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పాత విధానాన్ని కొనసాగిస్తుంది తన మేనిఫెస్టో లో విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15% నిధులు కేటాయిస్తానని చెప్పి 7.3% మాత్రమే కేటాయించడం సిగ్గు చేటు అన్నారు ఈ అభ్యాసన సంక్షోభం నుండి రాష్ట్రం బయటపడడానికి సరైన విధానం తీసుకురాకుండా కొత్తగా వచ్చిన ప్రభుత్వం కొన్ని ఆకస్మిక ఆలోచన అనాలోచిత చర్యలు చేపడుతుంది సుమారు 30 వేల పాఠశాలలను అభివృద్ధి చేసే బదులు బిఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాల అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం మండలానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు నియోజకవర్గానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ అనీ ,ప్రభుత్వ రంగంలో ఉన్న 17 యూనివర్సిటీలను సమగ్రంగా అభివృద్ధి చేసే బదులుగా స్కిల్ యూనివర్సిటీ అనీ,స్పోర్ట్స్ యూనివర్సిటీ అని కొన్ని పొంతనలేని చర్యలు చేపడుతుంది కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి నిరుద్యోగ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని వారు అన్నారు ప్రభుత్వ విద్య



వ్యవస్థను పటిష్టం చేయాలనీ వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ శిక్ష తరగతులకు ప్రిన్సిపాల్ గా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున వ్యవహరించారు ఈ కార్యక్రమంలో, ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి ఏ ఐ ఫ్ డి ఎస్ జాతీయ కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు టింకటి కుమార్ హైదరాబాద్ కన్వీనర్ శ్రీకాంత్ మార్త నాగరాజ్ పోలబోయిన రాజు, సాయిరాం రెడ్డి జవాజి శ్రీజిత్ , అరుణ్, వేణు లు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

# ఎన్‌డిఏ పక్షాలు మోడీ భజన మానాలి

## సంపాదకీయం...

ఎన్‌డిఎ పక్షంలో ఉన్న ఆయా పార్టీల నేతలు అధికారం కోసం కాకుండా దేశ హితం కోసం పనిచేయాలి. సమస్యలను దేవం ముందు ఉంచాలి. వాటి పరిష్కారానికి ఒత్తిడి తేవాలి. ప్రధానంగా నిరుద్యోగం, ఉపాధి రంగాలు క్షీణంచాయి. గత పదేళ్ల మోడీ అధికారం వేరు. ఇప్పుడు మోడీ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోంది. అది కూడా ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతోంది. ఈ క్రమంలో చంద్రబాబు, నితీశ్ కుమార్లాంటి వారు సమర్థత కనబర్చాలి. జలవనరులు మొదలుకుని అనేక సమస్యలపై చర్చించాలి. ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని ఎన్‌డిఎ పక్షాలు ఇక దేశం కోసం పనిచేయాల్సి ఉంది.ఏడాది కాలం గడిచింది. ఎన్‌డిఎ పక్షాలప్రభావం ఏమాత్రం లేదన్నది సుస్పష్టంగా కనిపిస్తోంది. కేవలం సొంత రాష్ట్రాల ప్రయోజనాలు కాకుండా దేశం కోసం ఆలోచన చేయాల్సిన బాధ్యత ఎన్‌డి పక్షాలపై ఉంది. కేవలం మోడీని పొగడ్తలతో ముంచెత్తకుండా ముందుకు సాగాలి. మోడీ పదేళ్ల కాలం పాలన ఒక ఎత్తు..ఈ ఐదేళ్ల కాలం మరో ఎత్తు అన్న విషయం గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది. ఇందులో ఏడాది గడిచింది. ఇక మిఇలింది నాలుగేళ్ల కాలమే. ఇప్పడే ఎన్‌డిఎ పక్షాలకు అధికారం వచ్చింది. ఉమ్మడిగా పాలించే అవకాశం చిక్కింది. ఈ క్రమంలో వీరంతా దేశం కోసం కఠిన పరిశ్రమ చేయాలి. దేశం ఎన్నో సమస్యలను, సవాళ్లను ఎదుర్కొంటోంది. అవేమీ పరిష్కరించ లేని సమస్యలు కాదు..అవన్నీ కూడా పరిష్కార యోగ్యంగా ఉన్నవే. కాకపోతే చిత్తశుద్ధి పెట్టి పనిచేయాల్సి ఉంది.



ప్రధానంగా ఎన్‌డిఏ పక్షాలు ముందుగా దేశం ముందున్న సమస్యలపై చర్చ చేయాలి. తమతమ రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల ఆకాంక్షలను తెలుసు కోవాలి. వాటిని ఎన్‌డిఎ వేదికపై పెట్టి చర్చించాలి. ముందుగా ప్రజలు తమంతగా తాము ధైర్యంగా బతకగలిగే పరిస్థితులను తీసుకుని రావాలి.

ఇందుకు సంకల్పం కూడా కావాలి. ఎన్నికల్లో గెలిచాం..మరో ఐదేళ్ల తరవాత గెలవడం ఎలా అన్న తరహాలో పథకాలతో పోటీపడుతూ పోతే ప్రజలు మరో పార్టీని ఆదరిస్తారని గుర్తించాలి.దేశీయంగా విమానయాన రంగం పూర్తిగా దెబ్బతింది. అనేక నగరాలకు నేరుగా వెళ్లేలా విమాన సర్వీసులను గుర్తించాలి. ప్రజలకు అందుబాటు ధరల్లో విమాన సౌకర్యం కలిగించేలా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రణాళికలు సిద్దం చేయాలి. ఇక ప్రధానంగా ఉచిత పథకాలకు, తాయిలాలకు స్వస్తి పలకాలి. ప్రజలను బిచ్చగాళ్లుగా చేసే పథకాల రచనను మానాలి. ప్రజలు స్వయం శక్తితో బతికేలా చేయాలి. వండివార్చి పెడతామన్న రీతిలో డబ్బుల పందేరం చేసే పద్దతులను మానుకోవాలి. ప్రధానంగా విద్య,వైద్యరంగాలను బలోపేతం చేయాలి. ప్రతి ఒక్కరు సర్కార్ స్కూళ్ల వైపు చూసేలా చేయాలి. కార్పోరేట్ దోపిడీని అడ్డుకోవాలి. వైద్యరంగంలో కూడా విప్లవాత్మక మార్పులు తీసుకుని రావాలి. ప్రభుత్వ ఆస్పత్రులు కార్పోరేట్ ఆస్పత్రులను తలదన్నేలా పటిష్టం చేయాలి. ఇందుకు ఎంతైనా ఖర్చు చేయాలి. అలాగే ధరలను అదుపు చేసేందుకు కసతరత్తు చేయాలి. నిరుద్యోగ సమస్యను ప్రధాన అంశంగా తీసుకుని ముందుకు సాగాలి. అదేపనిగా ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలను అడ్డుకోవాలి. విశాఖస్టీల్ కావచ్చు..ఎల్‌ఐసి లాంటి సంస్థలను బలోపేతం చేస్తే కొంతయినా నిరుద్యోగ సమస్య తీరుతుందని గుర్తించాలి. కొత్తగా సంస్థలను తీసుకుని రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. అవంతేగాకుండా సమస్యలు ఏవైనా పార్లమెంటులో చర్చ జరిగేలా చూడాలి. గత పదేళ్లలో ఏ అంశంలోనూ సమగ్ర చర్చ జరగలేదు. విపక్షాలను పురుగులకన్నా హీనంగా చూశారు. మాట్లాడితే సభనుంచి బయటకు పంపారు. ఈ తరహా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నుంచి బయటపడాలి. బీజేపీలో ఆత్మవిమర్శ వస్తుందని..ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారని..ప్రజలకు మేలు జరుగుతుందని అంతా భావించేలా చేయాలి. బిజెపి అంటే ఇక్కడ మోడీ అని మాత్రమే గుర్తించాలి. మంచి చేసి ప్రజల మనసులు గెల్చుకోవడం ద్వారా ఎన్నికల్లో గెలవాలన్న భావన లేదా ఆలోచన స్థిరపడాలి. ధరలు తగ్గించడం, ముఖ్యంగా గ్యాస్, పెట్రో ధరలు తగ్గించడం, నిత్యావసరాల ధరలు తగ్గించడం, జిఎస్టీ భారాలపై కోతలు పెట్టడం, బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గించడం, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన చేయడం వంటి విషయాల్లో ఆలోచన చేయడం వంటివి బిజెపి నేతల ఎజెండాలో ప్రధానం కావాలి. ఎన్‌డిఏ నేతల ఎజెండాలో ఇవి చేరాలి. వీటికోసం చంద్రబాబు,నితీశ్ తదితరులు పట్టుబట్టాలి. కేవలం బిజెపిని 240 సీట్లకే పరిమితం చేయడం ద్వారా ఎన్‌డిఏ నేతలకు పగ్గాలు అప్పగించారు. ఇప్పటికయినా బిజెపి అగ్రనాయకులుగా ఉన్న మోడీ, అమిత్ షా లు ఈ పరిణామాలను గుర్తించాలి. అన్ని పార్టీలకన్నా తాము భిన్నమని చెప్పుకుంటున్న బిజెపి ప్రజల కోణంలో పాలన చేయడం

మొదలు పెట్టాలి. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ చేయాలి. ప్రజలకు నమ్మకం కలిగించాలి. ఇలాంటి సమయంలో బీజేపీ అగ్ర నాయకత్వం స్పీడ్ పెంచాలి. బీజేపీ ఆశించిన స్థాయిలో పరిస్థితులు కనిపించడం లేదన్నది నూటికినూరు శాతం నిజం. ఈ క్రమంలో బిజెపి తన ఎజెండాను మార్చుకోవాలి. ముందుగా ప్రజల ఆశాలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవాలి. అందుకు తగిన ప్రణాళికతో ముందుకు సాగాలి. ఇకపోతే దేశంలో రాజకీయాల తీరు మారాలి. ఇంతకాలం దూకుడు ప్రదర్శించిన బిజెపి ఇప్పుడు దేశం కోసం దూకుడు ప్రదర్శించాలి. ఉమ్మడి పౌరస్మృతి రావాల్సిందే. విపక్షాలను తిట్టిపోస్తూ..అసలు సమస్యలను పక్కదారి పట్టించే రాజకీయాలను మానుకోవాలి.

## కొరిపల్లి శ్రీనివాస్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రెవిన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన కోరిపల్లి కి మంత్రి బొక్కే ఇచ్చి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించాలని ఆశీర్వదించారు జీవితంలో ఉన్నత పదవులు అధిరోహించి ఉన్నత స్థానాన్నికి చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. మంత్రి ఆశీస్సులు ఎప్పుడూ తన పై ఉండాలని శ్రీనివాస్ కోరారు అందుకు మంత్రి నవ్వుతూ భుజం తట్టారు అనంతరం తంబూరు దయాకర్ రెడ్డి శ్రీనివాస్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉప కులాల జేఏసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు డేవిడ్ రాజు తెలంగాణ మాదిగ హక్కుల రాష్ట్ర ఉపాధ్యక్షులు బడిశాల వెంకన్న దండోరా జిల్లా ప్రచార కార్యదర్శి కనకపుడి వీరస్వామి బుడగ జంగాల జిల్లా అధ్యక్షుడు జంగం ఆలేటి చినగంగు డక్కల సంఘం జిల్లా అధ్యక్షుడు అంతోని సురేష్ నాయకులు జంగం నగేష్ కొండపల్లి మధు వెంకన్న చెరుకుపల్లి భద్రయ్య గంగు చిన్న నరసయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరస్వామి కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం లో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ చామకూరి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం 19వ డివిజన్ లో జిపిఎస్ సంబానీ నగర్ ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.దీనిలో భాగంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలు వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం జీ గౌరీ ఉపాధ్యాయులు జీవన్ ఉషా మీనా అంగన్వాడీ టీచర్లు లలిత కుమారి జ్యోతి నాగమణి స్థానికులు పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ పాల్గొన్నారు.



# రేషన్ కార్డుదారులకు ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ

**రేషన్ షాపులలో రద్దీ ఉన్నచోట్ల టోకెన్ సిస్టం అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉండేలా రేషన్ డీలర్లు ఏర్పాట్లు చేయాలి**

**రేషన్ పరేషాన్ అక్షిత కథనానికి స్పందించిన వరంగల్ జిల్లా కలెక్టర్**




**వరంగల్, అక్షిత బ్యూరో:**

జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం సివిల్ సప్లై అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి లు పాల్గొని రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ఒకేసారి 3 నెలల రేషన్ సన్న బియ్యం పంపిణీ లో భాగంగా హమాలీ, ట్రాన్స్పోర్ట్, సర్వర్ జామ్, మేనేజ్మెంట్ సమస్యలు పై సమీక్ష సమావేశం నిర్వహించడమైనది.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వర్ జామ్ ఉన్నట్లయితే ప్రత్యేకమైన డోంగిల్ ఏర్పాటు చేసుకొని నెట్ స్పీడ్ పెంచుకొని త్వరగా ఆన్లైన్ పనిచేసేలా చూడాలని, మేనేజ్మెంట్ విషయానికొస్తే రేషన్ షాపుల్లో రద్దీ ఎక్కువగా ఉన్నట్లయితే టోకెన్ సిస్టం ఏర్పాటు చేసి ఉదయం 30, సాయత్రం 30 టోకెన్ పంపిణీ చేసి నిదానంగా సామాన్య ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రేషన్ సరుకులు పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.రేషన్ లబ్ధిదారులకు జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం ప్రజా పంపిణీ వ్యవస్థలోఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, వాతావరణ పరిస్థితులలో ప్రభావాన్ని అధికంగా ఎండ ఉన్నచోట్లలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని రేషన్ డీలర్లకు సూచించారు.జిల్లాలో మూడు ఎమ్మెల్యేస్ పాయింట్ ఉన్నాయని అవి నర్సంపేట వర్ధన్నపేట ఎనుమాముల నుండి 509 రేషన్ షాపులకు ఇప్పటివరకు 8349 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని రేషన్ షాపులకు పంపించడం జరిగింది ఇంకా ను 6411 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పంపించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అందుకు హామలీలను పెంచి ట్రాన్స్పోర్ట్ త్వరగా చేయుటకు సివిల్ సప్లై అధికారులు మానిటరింగ్ చేస్తూ త్వరగా రేషన్ బియ్యాన్ని పంపించ వలసిందిగా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమానికి డి సి ఎస్ ఓ కిష్టయ్య, డి ఎం సివిల్ సప్లై సంధ్యారాణి, ఎస్ డబ్ల్యూ సి మేనేజర్ స్టేజ్ వన్ కాంట్రాక్టర్ స్టేజ్ టూ కాంట్రాక్టర్స్ ఎమ్మెల్యేస్ పాయింట్ ఇంచార్జీలు, రేషన్ డీలర్స్ పాల్గొన్నారు.

# సిఎం పదవిని తాకట్టు పెట్టిన రేవంత్

**రాహుల్, రేవంత్ మాటలను నమ్మి మోసపోయిన జనం**

## బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు

**హైదరాబాద్, అక్షిత బ్యూరో:**

లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు మోసపోయారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన, రేవంత్ రెడ్డి 18 నెలల పాలన బేరీజు వేస్తే.. తెలంగాణ సీఎం పాలన ఏందో తెలుస్తుందన్నారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారని, ముఖ్యమంత్రి పదవిని రాహుల్ గాంధీ దగ్గర తాకట్టు పెట్టారని విమర్శించారు. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారని, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారని లక్ష్మణ్ మండిపడ్డారు. సోమవారం నాంపల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. 'ప్రధాని నరేంద్ర మోడీ భారత దేశాన్ని అగ్ర రాజ్యాల సరసన చేర్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో 4వ స్థానానికి తెచ్చారు. రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు. 11 ఏళ్ల మోడీ పాలన, రేవంత్ 18 నెలల పాలన బేరీజు వేస్తే.. రేవంత్ పాలన ఏందో తెలుస్తుంది. రాహుల్ గాంధీని కలవడానికి 45 సార్లు ఢిల్లీకి రేవంత్ వెళ్ళారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటు-న్నారు. ముఖ్యమంత్రి పదవిని రాహుల్ దగ్గర తాకట్టు- పెట్టారు. తెలంగాణ నుండి డిల్లీకి మూటలు మోస్తున్నారు. రాహుల్ రాయబారివా లేదా తెలంగాణకు జవాబుదారివా రేవంత్. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారు, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారు. ఈ రోజు కలెక్టర్లు, అధికారులు, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడాను. పనులు జరుగుతాయని మంత్రి హామీ ఇచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ చెప్పారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## ఆట



# చాహల్ ఫ్రాక్చర్స్‌తో ఐపీఎల్ ఆడాడు

## ఆర్జే మహ్వాష్ భావోద్వేగ పోస్ట్

అక్షిత ప్రతినిధి :

2025లో యుజ్వేంద్ర చాహల్ జట్టు పంజాబ్ కింగ్స్ ఫైనల్‌కు చేరుకుంది. కానీ విరాట్ కోహ్లీ జట్టు %=జదీ% వారిని 6 పరుగుల తేడాతో ఓడించింది. 17 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత %=జదీ %×ూా% ట్రోఫీని గెలుచుకుంది. అందువల్ల, దేశవ్యాప్తంగా సంబరాలు జరిగాయి. ఇంతలో, యుజ్వేంద్ర జట్టు ఓటమిపై గర్ల్‌ఫ్రెండ్ %=జీ% మహ్వాష్ తన బాధను వ్యక్తం చేసింది. మహ్వాష్ సోషల్ మీడియాలో ఒక భావోద్వేగ పోస్ట్‌ను షేర్ చేసింది. ఇప్పుడు ఈ పోస్టు వైరల్ అవుతోంది. చాహల్ మొత్తం సీజన్ గాయాలతో ఆడిన సంగతి చెప్పుకొచ్చింది. మహ్వాష్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో %×ూా% నుంచి ఇప్పటి వరకు చూడాని చాలా ఫొటోలను పంచుకున్నారు. ఈ చిత్రాల్లో ఆమె యుజ్వేంద్ర చాహల్, ప్రీతి జింటా, పంజాబ్ కింగ్స్ జట్టు ఆటగాళ్లతో వేర్వేరు ప్రదేశాల్లో దిగిన ఫొటోలు ఉన్నాయి. ఒక చిత్రంలో, ఆమె చాహల్, ప్రీతి ఇద్దరితో కనిపించింది..ఈ చిత్రాలతోపాటు చాహల్ గురించి సోషల్ మీడియాలో %=జీ% మహ్వాష్ సుదీర్ఘమైన పోస్టు పెట్టారు. 'అతను పోరాడాడు, గట్టిగా నిలబడ్డాడు. చివరి మ్యాచ్ వరకు ఆడాడు. రెండో మ్యాచ్‌లోనే అతని పక్కటెముకలకు గాయాలు అయ్యాయి తరువాత బౌలింగ్ చేస్తున్నప్పుడు అతని వేలు విరిగిపోయిందని ప్రజలకు తెలియదు. కాబట్టి యుజ్వేంద్ర చాహల్ కోసం ప్రత్యేక పోస్ట్, ఈ వ్యక్తి మొత్తం సీజన్‌లో 3 ఫ్రాక్చర్లతో ఆడాడు. అతను నొప్పితో అరుస్తూ బాధపడుతున్న మనమందరం చూశాము కానీ అతను వెనక్కి తగ్గడం ఎప్పుడూ చూడలేదు.'మహ్వాష్ ఇంకా ఏం రాశారంటే, 'మీ వెంట పెద్ద యోధుడు ఉన్నాడు. జట్టు చివరి బంతి వరకు



పోరాడుతూనే ఉంది. ఈ సంవత్సరం ఈ జట్టుకు మద్దతుదారుగా ఉండటం గౌరవంగా ఉంది. బాగా ఆడిన వారు, ఈ ఫొటోస్‌లో ఉన్న ప్రతి ఒక్కరూ నా హృదయానికి దగ్గరగా ఉన్నారు. వచ్చే ఏడాది కలుద్దాం. అలాగే, టైటిల్ గెలుచుకున్నందుకు %=జదీ%, అభిమానులకు చాలా అభినందనలు..' అని ముగించారు.



# మహిళా అంపైర్‌పై రవిచంద్రన్ అశ్విన్ ఆగ్రహం

అక్షిత ప్రతినిధి :

అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్మెంట్ తీసుకున్న రవిచంద్రన్ అశ్విన్ ప్రస్తుతం లీగ్ క్రికెట్ ఆడుతున్నాడు. తమిళనాడు ప్రీమియర్ లీగ్ డిండిగల్ డ్రాగన్స్ జట్టుకు కెప్టెన్ గా ఉన్నాడు. ఒక మ్యాచ్ సందర్భంగా అశ్విన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అతన్ని ఎల్బీడబ్ల్యూగా ప్రకటించిన మహిళా అంపైర్ పై సీరియస్ అయ్యాడు. అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైరైన అశ్వినేనా అని అభిమానులు సైతం షాకవుతున్నారు.. స్టార్ స్పోర్ట్స్ తమిళ్ ఈ వీడియోను షేర్ చేసింది. అశ్విన్ అంపైర్ పై కోపంగా ఉన్నట్లు వీడియోలోలో స్పష్టంగా కనిపిస్తోంది, ఎందుకంటే అంపైర్ తనను ఎల్బీడబ్ల్యూగా అవుట్ ఇచ్చారు. అశ్విన్ సీరియస్ గా ఉన్న వీడియోపై అభిమానులు విభిన్నంగా స్పందిస్తున్నారు. తమిళనాడు ప్రీమియర్ లీగ్ లో డిండిగల్ డ్రాగన్స్, ఐడ్రీమ్ తిరుపూర్ తమిజాన్స్ మధ్య ఆదివారం నాడు మ్యాచ్ జరిగింది. గ్రూప్ స్టేజ్ లో జరిగిన ఈ మ్యాచ్ లో అశ్విన్ ఓపెనర్ గా బ్యాటింగ్ కు వచ్చాడు. అయితే అశ్విన్ సాధారణంగా లోయర్ ఆర్డర్ లో బ్యాటింగ్ చేస్తాడు, కానీ ఈ మ్యాచ్ లో ఇన్నింగ్స్ ప్రారంభించాడు. అతను 11 బంతుల్లో 18 పరుగులు చేసి ఔటయ్యాడు. కానీ తాను ఔటైన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. అశ్విన్ ఈ బంతిని స్వీప్ చేయాలనుకున్నాడు, కానీ బంతి మిస్ అయి ప్యాడ్లకు తగిలింది. దాంతో అంపైర్ అశ్విన్ ను ఎల్బీడబ్ల్యూ ఔట్‌గా ప్రకటించారు. అశ్విన్ వెంటనే అంపైర్ దగ్గరకు వెళ్లి ఏదో చెప్పడానికి ప్రయత్నించాడు. అంపైర్ అతని మాటలను పట్టించుకోకుండా ముందుకు వెళ్లిపోయారు.

# ఇక వడ్డీరేట్ల కోతలకు బ్రేక్?

అక్షిత ప్రతినిధి :

తాజా ద్రవ్యసమీక్షలో ఒకేసారి అర శాతం రెపో రేటును తగ్గించిన ఆర్బీఐ.. ఇక ఈ కోతలకు బ్రేక్ వేయనుందా? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంకేతాలే ఇందుకు నిదర్శనం. భవిష్యత్తులో వడ్డీరేట్ల తగ్గింపులు, పెంపులు.. వృద్ధిరేటు, ద్రవ్యోల్బణంపైనే ఆధారపడి ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఆర్బీఐ తమ పాలసీ వైఖరిని ఎకామ్డేటివ్ నుంచి న్యూట్రల్‌కు మార్చుకుంటున్నట్టు ప్రకటించింది మరి.

దీంతో రాబోయే ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్ల కోతలు తప్పక ఉంటాయని అంచనా వేయలేని పరిస్థితి. ఇప్పటిదాకా ఎకామ్డేటివ్ మానిటరీ పాలసీని ఆర్బీఐ పాటించింది. దీంతో వడ్డీరేట్లు తగ్గుతూ వచ్చాయి. కాగా, ఆర్బీఐ ప్రధానంగా మూడు ద్రవ్య విధాన వైఖరిలను ప్రదర్శిస్తుంది.అందులో హాకిష్ పాలసీ ఒకటైతే, మరొకటి డోవిష్ పాలసీ. ఇంకొకటే న్యూట్రల్ పాలసీ. హాకిష్ పాలసీలో ద్రవ్యోల్బణం అదుపే లక్ష్యంగా వడ్డీరేట్లను అధిక స్థాయిల్లోనే ఉంచుతుంది. వడ్డీరేట్లను పెంచడం తప్ప తగ్గించదు. ఇక డోవిష్ పాలసీ (ఎకామ్డేటివ్)లో జీడీపీ వృద్ధికి పెద్దపీట వేస్తుంది.

మార్కెట్‌లో ద్రవ్య సరఫరా పెరిగేలా, రుణ లభ్యతను పెంచేలా వడ్డీరేట్లను స్థిరంగా లేదా తగ్గిస్తూ ఉంటుంది. న్యూట్రల్ పాలసీలో ద్రవ్యోల్బణం, జీడీపీ డాటాల ఆధారంగా వడ్డీరేట్లను ఆర్బీఐ పెంచడం లేదా తగ్గించడం చేస్తుంది.ఇదిలావుంటే దేశ వృద్ధిరేటు పురోగతికి తమ వంతుగా చేయాల్సింది చేశామని, ఇక మిగతావాళ్లూ చేయాలని మల్హోత్రా అన్నారు. బ్యాంకులు రెపో తగ్గింపు ప్రయోజనాన్ని రుణగ్రహీతలకు అందజేయాలంటూ పరోక్షంగా రుణాలపై వడ్డీరేట్ల తగ్గింపునకు పిలుపునిచ్చారు. ఇక భారత్-పాక్ ఉద్రిక్తతల ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థపై చాలా స్వల్పమన్నారు. కాగా, క్రిప్టో కరెన్సీలపై ఒకింత ఆందోళన వ్యక్తం చేశారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

# 16 నుంచి ఆర్ఎఫ్‌సీఎల్‌లో యూరియా ఉత్పత్తి ?

ఫర్టిలైజర్‌సిటీ, అక్షిత ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లా రామగుండం కర్మాగారంలో యూరియా ఉత్పత్తిని ఈ నెల 16న ప్రారంభించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రతి మేలో వార్షిక మరమ్మతుల్లో భాగంగా ఆర్ఎఫ్‌సీఎల్ షట్‌డౌన్ చేస్తారు. మళ్లీ జూన్‌లో తెరుస్తారు. అయితే ఈ నెల 8నే మరమ్మతులు పూర్తిచేయాల్సి ఉండగా, యూరియా తయారీలో కీలకమైన క్యాటలిస్ట్ కెమికల్ రాక జాప్యం జరిగింది. దీంతో 8 రోజులు ఆలస్యంగా ఉత్పత్తి ప్రారంభించనున్నారు.ఢిల్లీ నుంచి వచ్చిన నిపుణులు యుద్ధప్రాతిపదికన ఆర్ఎఫ్‌సీఎల్‌ను ఉత్పత్తి దశలోకి తేవడానికి చర్యలు ప్రారంభించారు. 11న ఆర్ఎఫ్‌సీఎల్‌ను లైటాఫ్ చేస్తే 16వ తేదీ నాటికి ఉత్పత్తి దశలోకి వచ్చే అవకాశం ఉంది. ఏటా వానకాలం సీజన్‌లో తెలంగాణకు 9.5 లక్షల టన్నుల యూరియా అవసరం ఉండగా, ఆర్ఎఫ్‌సీఎల్ 3.5 లక్షల టన్నుల యూరియా సరఫరా చేస్తున్నది. రోజుకు 2,200 మెట్రిక్ టన్నుల అమ్మోనియా, 3,850 మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి జరుగుతుంది. ఈ ఏడాది 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటి వరకు ఆర్ఎఫ్‌సీఎల్‌లో 0.24 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి జరిగింది.



# సిపిఐ ఎమ్మెల్యేకు నందులాల్ అగర్వాల్ క్షమాపణ చెప్పాలి

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ డిమాండ్

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**




సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కు నందులాల్ అగర్వాల్ క్షమాపణ చెప్పాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన చేర్యాల మండల విలేకరులతో సోమవారం మాట్లాడుతూ.. కొత్తగూడెం గడ్డపై పీడిత ప్రజల పక్షాన కార్మిక కర్షకుల ప్రజా గొంతుకై అసెంబ్లీ లోపల, బయట గర్జించే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు విజయాన్ని జీర్ణించుకోలేకనే తప్పుడు పద్ధతులో ఎన్నికల అనర్హత పిటీషన్ దాఖలు చేశారన్నారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుపై నందులాల్ అగర్వాల్ వేసిన ఎన్నికల అనర్హత పిటీషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేతను హర్షం వ్యక్తం చేస్తూ, నందులాల్ అగర్వాల్ వెంటనే ఎమ్మెల్యే సాంబశివరావు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కామ్రేడ్ సాంబశివరావు సిపిఐ జెండా ఎత్తుకొని నిత్యం తాడిత, పీడిత జనాల పక్షాన నిలబడి ఎన్నో నిర్బంధాలను, ఆటుపోట్లు తట్టుకొని నిలబడ్డ ఎర్రటి సూర్యుడు, ఉమ్మడి రాష్ట్రంలో ఎమ్మెల్యేగా బయ్యారం గనుల అవినీతిపై రాజీలేని పోరాటం సాగించిన నిజాయితీ గల గొప్ప కమ్యూనిస్టు నాయకుడని, 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థిగా కొత్తగూడెం నియోజకవర్గం నుండి ఎన్నికల బరిలో నిలబడి 30 వేలకు పైగా భారీ మెజార్టీతో గెలుపొందిన ప్రజల మనిషి ఈ విజయాన్ని చూసి ఓర్వలేక కొత్తగూడెం కు చెందిన నందులాల్ అగర్వాల్ ఎన్నికల అఫిడవిట్ పై వక్ర బుద్ధితో పిటిషన్ దాఖలు చేస్తే ఆపిటేషన్ పై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘంగా విచారణ జరిపి సోమవారం ఎలాంటి ఆధారాలు లేవని తేల్చి అనర్హత పిటిషన్ కొట్టివేసిందని అన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కళ్యాణ లక్ష్మీ - షాధి ముబారాక్ చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**

తుర్కపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి లబ్ధిదారులకు ఇళ్ళ పట్టాలు మరియు కళ్యాణ లక్ష్మీ షాది ముభారక్ చెక్కులనుఅందజేసారు. తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటి అమలుకు శ్రీకారం చుట్టారని ఇందిరమ్మ స్ఫూర్తితో సోనియమ్మ ఆశీస్సులతో పేద వాని సొంతింటి కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే నని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేశం, పంచాయితీ కార్యదర్శి అనురాధ,కారోబార్ ఎరుకల స్వామి గౌడ్, నాయకులు గొప్ప కొండల్ రెడ్డి,గాజే మల్లేశం,ఎర్రోజు కేదారి చారి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు పంపిణి



**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

మండలంలోని చిరుమర్తి గ్రామానికి చెందిన నక్కల చిన్న పిచ్చయ్య ఇటీవల అనారోగ్యం తో బాధపడుతూ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స చేయించు కోవడం జరిగింది.స్థానిక భారత రాష్ట్ర సమితి నాయకు ల ద్వారా ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకోవడం జరిగింది.ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి సభ్యులు ఎంసి కోటిరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.42,500 మంజూరు చేయించారు.ఆర్థిక సహాయం చెక్కును బిఆర్ఎస్ మండల కార్యదర్శి కూరేళ్ల వెంకటాచారి చేతుల మీదగా లబ్ధిదారునికి అందజేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మహమ్మద్ సలీం,నాయకులు గొట్టిపర్తి బచ్చయ్య, అల్లాబకాష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**

ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో యాస యాదిరెడ్డి మరణించిన విషయం తెలుసుకున్న కె హెచ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి వారి కుటుంబానికి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, ఆత్మకూర్ తాజా మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, నాయకులు మహిళ మండల పార్టీ అధ్యక్షురాలు సోలిపురం అరుణ కోర బిక్షపతి, మజ్జిగ రాంబాబు, కొండపల్లి అబ్బ సాయిలు, నాటి స్వామి, లోడి మధు, పాశంఅశోక్ రెడ్డి, యాస రామచంద్రారెడ్డి, మోహన్ రెడ్డి, ఎలిమినేటి వెంకటయ్య, బుచ్చిరెడ్డి, యాస చందు, గట్టు విశాల్, పంజాల రాజు, లోడి ప్రదీప్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదరులు పాల్గొన్నారు.



# పూడిక తీత పనులు పూర్తి స్థాయిలో చేపట్టాలి

## సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

**మిర్యాలగూడ, జూన్ 9 అక్షిత ప్రతినిధి :**





పట్టణంలోని ప్రధాన మురుగు కాలువల పూడిక తీత పనులు పూర్తిగా చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం సీతారాంపురంలోని మురుగు కాల్వను పరిశీలించి అక్కడే నిరసన తెలిపారు. సీతారాంపురం, ముత్తిరెడ్డి కుంట ప్రధాన మురుగుకాలువల పూడికతీత పనులకు గాను నాలుగు విభాగాలుగా 60 లక్ష రూపాయలు కేటాయించారని తెలిపారు. ఆయా బ్రిడ్జిల వద్ద కంపచెట్లు, పిచ్చి మొక్కలు, మురుగుతో నిండి ఉన్నాయని చెప్పారు. ఇటీవల మున్సిపల్ అధికారులు కేవలం బ్రిడ్జి దగ్గర మాత్రమే నామమాత్రంగా పూడిక తీశారని ఆరోపించారు. తీసిన వ్యర్థాలు బ్రిడ్జిలపైనే వేసి తొలగించలేదని దీనివల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని విమర్శించారు. కాల్వలలో పిచ్చి మొక్కలు మురికి నీరు అలాగే ఉందని, వర్షాలు పడితే నీరు పారకుండా జామ్ అయి సమీపంలో ఉన్న ఇండ్లలో వరద నీరు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. నామమాత్రంగా పనులు చేసి బిల్లులు డ్రా చేసుకుంటున్నారని దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పూడికతీత పనులు పూర్తిగా చేపట్టాలని డిమాండ్ చేశారు. కాల్వలో పూడికను పూర్తిగా తీసివేయాలని కోరారు. వరద నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు ఎం.రవినాయక్ టూ టౌన్ కార్యదర్శి బావాండ్ల పాండు, సీనియర్ నాయకులు గాదె పద్మ, మాజీ కౌన్సిలర్ వీరాచారి, భాస్కర్, నాగుల్, సాహెబ్, యాదమ్మ, బాబా, అతిక్ పాల్గొన్నారు.

# గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి

## సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

**దుబ్బాక అక్షిత ప్రతినిధి :**



రాయపోల్, దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్లను సందర్శించిన గజ్వేల్ ఏసిపి కె. నర్సింలు సోమవారం పోలీస్ స్టేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅధికారులు సిబ్బంది ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి అని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజాబుల్ పోలింగ్ విధులు నిర్వహించాలి. ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి. వర్టికల్ వారిగా విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తు దారునితో మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు, అధికారులు సిబ్బంది సమిష్టిగా సమన్వయంతో విధులు నిర్వహించాలి.ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి, మహిళల రక్షణకు పెద్దపీట వేయాలి సూచించారు. సీజ్ చేసిన వాహనాలను సంబంధిత వాహన యజమానులకు సాధ్యమైనంత త్వరగా అందజేయాలని సూచించారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలని వారంలో రెండు మూడు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని తెలిపారు. కేడీలు, డిసీలు సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు, అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు,రోడ్డు ప్రమాదాలను నివారణ గురించి ప్రతిరోజు ఉదయం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించి హెల్మెట్ సీట్ బెల్ట్ డ్రైవింగ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ ఇన్సూరెన్స్ తదితర అంశాలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలను సందర్శించినప్పుడు గ్రామాలలో ఏం జరుగుతుంది ఏం జరగబోతుందని ముందస్తు సమాచారం సేకరించాలని తెలిపారు. ప్రోయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలన్నారు.సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు, ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శించినప్పుడు గంజాయి ఇతర మత్తు పదార్థాలు బెట్టింగ్ సైబర్ నేరాల గురించి ప్రజలకు యువతి యువకులకు అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తొగుట సిఐ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ రఘుపతి, దౌల్తాబాద్ ఎస్ఐ ప్రేమ్ దీప్, రెండు పోలీస్ స్టేషన్లో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ అఫ్రోజ్ కు పీ.హెచ్. డీ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.**



ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి మొహమ్మద్ అఫ్రోజ్ ను డాక్టరేట్ వరించింది. నూతన హెటెరోసైక్లిక్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, వర్గీకరణ, జీవ మూల్యాంకనం, పరమాణు డాకింగ్ పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ అసాధారణ పరిశోధన, ఔషధ రసాయన శాస్త్ర రంగానికి గణనీయమైన కృషినిసూచిస్తోందన్నారు. చర్య యొక్క సంభావ్య విధానాలను మరింత అర్థం చేసుకోవడానికి, సిలికో మాలిక్యులర్ డాకింగ్ అధ్యయనాలు డాక్టర్ అఫ్రోజ్ పరిశోధన నిర్వహించినట్టు తెలిపారు. ఇది సంశ్లేషణ చేయబడిన ఉత్పన్నాలు, వివిధ లక్ష్య ప్రోటీన్ల మధ్య బలమైన బైండింగ్ అనుబంధాలను వెల్లడించిందన్నారు. అదనంగా ఎ.డి.ఎం.ఇ.టి ప్రొఫైలింగ్ ఈ సమ్మేళనాలు లిన్సిక్స్ యొక్క ఐదు నియమాలకు కట్టుబడి ఉన్నాయని నిర్ధారించినట్టు తెలిపారు. ఇది ఆశాజనమైన ఫార్మకోకైనటిక్ లక్షణాలు, ఔషధ సారూప్యతను సూచిస్తోందన్నారు.ఈ పరిశోధన ఫలితాలు ఈ సమ్మేళనాల చికిత్సా అనువర్తనాలలో, ముఖ్యంగా క్యాన్సర్, మల్టీడ్రగ్ రెసిస్టెంట్ (ఎండీఆర్) బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల చికిత్సలో భవిష్యత్తులో అన్వేషణకు బలమైన పునాది వేస్తాయని తెలిపారు. మరింత ప్రభావవంతమైన, లక్ష్య చికిత్సలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉన్న ఔషధ రసాయన శాస్త్రవేత్తలకు ఇది విలువైన అంతర్దృష్టులను అందిస్తుందన్నారు. డాక్టర్ అఫ్రోజ్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ అఫ్రోజ్ విజయం, విద్యా నైపుణ్యం, అత్యాధునిక పరిశోధన, సామాజిక ప్రభావం పట్ల గీతం యొక్క శాశ్వత నిబద్ధతకు ఒక ఉదాహరణగా నిలుస్తుందని తెలిపారు.

# వి ఎం బంజరలో ఘోర రోడ్డు ప్రమాదం

## -మహిళ పంచాయతీ కార్యదర్శి మృతి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నా బానోత్ సోనాలి (30) తన స్కూటీపై డ్యూటీ కి వెళ్తుండగా లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. రోడ్డుపై శరీర భాగాలు నుజు నుజ్జుగా మారాయి. ఆమె మృతి పట్ల ఉద్యోగ సంఘాల నాయకులు పంచాయతీ కార్యదర్శులు సంఘం వారి కుటుంబాన్ని పరామర్శించి ఆమె భౌతిక కాయానికి నివాళులర్పించారు.

# సలీం కుటుంబానికి అండగా ఉంటాం

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**



చేర్యాల మండల పరిధిలోని పెద్దరాజుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మహమ్మద్ సలీం వారి తండ్రి మరణించినందున, సోమవారం ఈ విషయం తెలుసుకున్న జనగామ డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఫోన్ ద్వారా సలీం కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ సందర్భంగా చేర్యాల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి, మృతుని కుటుంబాన్ని పరామర్శించి, మనో ధైర్యం తెలిపారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ నాయకులు ఆరుట్ల వినీత్, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఫోటోగ్రాఫర్ మృతి నేత్రాలను దానం చేసిన కుటుంబీకులు

## కుటుంబాన్ని అభినందించిన గ్రామస్తులు

**చేర్యాల (సిరసనగండ్ల) అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా సిరిసనగండ్ల గ్రామానికి చెందిన పబ్బా చంద్రశేఖర్ ఫోటోగ్రాఫర్ నిన్న సాయంత్రం బ్రెయిన్ హేమరేజ్ తో మృతి చెందాడు. మృతునికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. తండ్రి నేత్రాలను దానం చేస్తే ఇద్దరికీ కంటి చూపును ప్రసాదించవచ్చని మృతుని కుమారుడు సాయి తేజకు సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చోడవరపు లింగమూర్తి అవగాహన కల్పించారు. వెంటనే స్పందించిన మృతుని కుమారుడు సాయి తేజ కుటుంబ సభ్యులతో మాట్లాడి తండ్రి కళ్లను దానం చేయడానికి అంగీకారం తెలిపారు. ఆదివారం రాత్రి సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాసన్ టెక్నీషియన్ ఉదయ్ సహకారంతో మృతిని నేత్రాలను సేకరించి వాసన్ ఐ బ్యాంకుకు తరలించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ చంద్రశేఖర్ మరణించినా, ఆయన చూపు మాత్రం సజీవంగా మరో ఇద్దరి దేహంలో ఈ లోకాన్ని చూస్తాయన్నారు. ఇది మహా పుణ్య కార్యమని తండ్రిని కోల్పోయిన దుఃఖంలో కూడా మరో ఇద్దరికి చూపును ప్రసాదించడానికి ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. నేత్రదాత కుటుంబ సభ్యులకు వాసన్ ఐ బ్యాంక్ అభినందన పత్రాన్ని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు పాల్గొన్నారు. నేత్రదాత కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గాండ్ల సంఘం పెద్ద మనుషులు, మరియు గ్రామస్తులు అభినందించారు.







# కంటికి కపడని యుద్ధం చేస్తున్న త్రిష, నయన్

థగ్ లైఫ్ సినిమాతో శ్రుతిహాసన్ మాత్రమే కాదు, త్రిష అండ్ నయన్ కూడా యమాగా ట్రెండ్ అవుతున్నారు. శ్రుతి పాట పాడారు, ఆ పాట గురించి మాట్లాడారు కాబట్టి ట్రెండింగ్ ఓకే. త్రిష అందులో యాక్ట్ చేశారు కాబట్టి ఓకే. మరి నయనతార ప్రస్తావన ఎందుకొచ్చినట్టు.. కమాన్ లెట్స్ వాచ్... థగ్ లైఫ్‌లో త్రిష షుగర్ బేబీ అంటూ స్టెప్పులేసిన తీరు చూసి, వింటేజ్ పొన్ను ఈజ్ బ్యాక్ అని అనుకున్నారు. ఎలాగూ గుడ్ బ్యాడ్ అగ్లీ హిట్ మీదున్నారు కదా... థగ్ లైఫ్ కూడా ఆ సక్సెస్ స్ట్రీక్‌ని కంటిన్యూ చేస్తుందని భావించారు జనాలు. కాకపోతే అనుకున్నదొకటి అయ్యిందొకటి. థగ్ లైఫ్‌లో త్రిష రోల్ మీద ట్రోల్ స్టార్ట్ అయింది. కొన్ని సన్నివేశాల్లో త్రిష హద్దు మీద అందాల ప్రదర్శన చేశారనే టాక్ వైరల్ అవుతోంది. అంతే కాదు, ఈ సినిమాలో త్రిష రోల్ తీసేసినా కథా పరంగా పెద్దగా వచ్చే నష్టం ఏమీ లేదనే మాటలూ వినిపిస్తున్నాయి. మణిరత్నం థగ్ లైఫ్ కథ చెప్పగానే... కేరక్టర్ పేలవంగా ఉందని అర్థం చేసుకున్నారు కాబట్టే, ఈ సినిమా నుంచి నయనతార తప్పుకున్నారని అంటున్నారు నెటిజన్లు. సినిమా నుంచి క్విట్ అయి మంచి పని చేశారంటూ నయన్‌కి థాంక్స్ చెప్పుకుంటున్నారు ఫ్యాన్స్. ఒకప్పుడు నయన్‌కీ, త్రిషకీ మధ్య పచ్చగడ్డి వేసినా భగ్గుమనేది. కానీ ఇప్పుడు ఇద్దరూ ఫ్రెండ్లీగానే ఉంటున్నారు. వారిద్దరు కలిసి పోయినా, ఫ్యాన్స్ లో మాత్రం ఇంకా ఐకమత్యం రాలేదనే విషయం.. ఇప్పుడు త్రిషను నెగటివ్‌గా ట్రోల్ చేయడాన్ని బట్టి అర్థం అవుతోందంటున్నారు క్రిటిక్స్.





# కోలీవుడ్‌లో నెంబర్‌వన్‌గా మమిత బైజు

కొత్త సినిమాల టాపిక్ వచ్చిన్ ప్రతిసారీ క్రేజ్ ఉన్న హీరోయిన్లను గురించి మాట్లాడుకోవడం అలవాటు. ఇప్పుడు మమిత బైజు గురించి కూడా కోలీవుడ్‌లో అలాంటి టాపిక్కే నడుస్తోంది. ఫోర్త్ కమింగ్ స్టార్ హీరోల సినిమాల్లో నాయికగా మమిత పేరే స్ట్రాంగ్‌గా వినిపిస్తోంది. ప్రేమలు సినిమాతో పాపులారిటీ సంపాదించుకున్నారు మమిత బైజు. తెలుగులో వరుస సినిమాలతో హల్‌చల్ చేసే అవకాశాలు చాలానే ఉన్నాయనే టాక్ అప్పట్లో బాగా నడిచింది. బట్, సర్‌ప్రైజింగ్గా ఆమె కోలీవుడ్‌కే పరిమితమయ్యారు. ప్రస్తుతం విజయ్‌తో జననాయగన్ సినిమా చేస్తున్నారు మమిత. ఇటు తెలుగు ప్రొడక్షన్ హౌస్‌కి కూడా సైన్ చేశారు ఈ బ్యూటీ. ప్రదీప్ రంగనాథన్ నెక్స్ట్ సినిమాలో నాయికగా నటిస్తున్నారు మమిత బైజు. ఈ సినిమా ఓపెనింగ్ ఆ మధ్య జరిగింది. నెక్స్ట్ సూర్య సినిమాలోనూ హీరోయిన్‌గా నటిస్తున్నారు మమిత. పళని మురుగన్ ఆలయాన్ని దర్శించి పనులు మొదలుపెట్టేసింది టీమ్. సూర్య పక్కన ప్రేమలు బ్యూటీని ఎప్పుడెప్పుడు చూస్తామా అని వెయిట్ చేస్తున్నారు ఫ్యాన్స్. వీటన్నిటికీ తోడు ధనుష్‌తోనూ త్వరలో మమిత జోడీ కట్టనున్నారనే టాక్ స్ప్రెడ్ అవుతోంది. ఇప్పుడు వినిపిస్తున్న ఈ ప్రాజెక్టులన్నీ థియేటర్లకు వచ్చి సక్సెస్ అయితే, నెక్స్ట్ నెంబర్ వన్ హీరోయిన్ రేసుకి మమిత టఫ్ పోటీ ఇవ్వడానికి రెడీగా ఉన్నట్టే మరి.

# అక్కడ ట్యాటు తొలగించిన సమంత


స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం నిర్మాతగానూ సినిమాలు చేస్తుంది. హీరోయిన్ గా స్టార్ డమ్ అందుకుంది సామ్.. ఇప్పుడు నిర్మాతగా మారింది. ఇటీవలే శుభం అనే సినిమా చేసింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. తక్కువ సమయంలో స్టార్ హీరోయిన్‌గా మారిపోయిన సమంత.. టాలీవుడ్ లో దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించారు. సమంత అందానికి, నటనకు ఫిదా కానీ కుర్రాడు ఉండడు. సమంత తెలుగుతో పాటు తమిళ్, హిందీలోనూ నటిస్తూ మెప్పిస్తుంది. సిటాడెల్ అనే సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సామ్ గతంలో ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్ సిరీస్ లో నటించి మెప్పించింది. ఈ సిరీస్ తో హిందీ ఆడియన్స్ కు దగ్గరయిన సామ్ ఇప్పుడు. సిటాడెల్ సిరీస్ తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ సిరీస్ ఓటీటీలోఅదరగొడుతోంది. నెట్ ఫ్లిక్స్ లో ట్రెండింగ్‌లో ఉంది ఈ సిరీస్. త్వరలోనే సమంత హీరోయిన్ గా ను బిజీ కానుంది. ఇదిలా ఉంటే తాజాగా సమంతకు సంబందించిన ఓ వీడియో వైరల్ అవుతుంది. ఈ వీడియోలో సమంత మెడ పై టాటూ కనిపించకపోవడంతో నెటిజన్స్ షాక్ అవుతున్నారు. సమంత టాటూ కనిపించకపోవడంతో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సమంత టాటూ తొలగించిందని కొంతమంది. లేదు మేకప్ తో కవర్ చేసిందని మరికొంతమంది అంటున్నారు. సమంత మెడపై వైఎమ్‌సి అనే టాటూ ఉంటుంది. తన మొదటి సినిమా ఏమాయ చేసావె గుర్తుగా ఆ టాటూ వేయించుకుంది సమంత. గౌతమ్ మీనన్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో నాగ చైతన్య హీరోగా నటించాడు. అయితే ఈ వైఎమ్‌సి టాటూ గురించి పలు ఇంటర్వ్యూల్లోనూ చెప్పింది సమంత. ఇప్పుడు టాటూ కనిపించక పోవడంతో నెటిజన్స్ రకరకాలుగా స్పందిస్తున్నారు. ఇక సామ్ సినిమాల విషయానికొస్తే.. బాలీవుడ్ లో రక్త్ బ్రహ్మాండ్ అనే సిరీస్ లో నటిస్తుంది. ఈ సిరీస్ కు రాజ్ డీకే దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే మా ఇంటి బంగారం అనే సినిమాలోనూ నటిస్తున్నారు సామ్.

# సినిమాకు విచిత్రమైన టైటిల్

కొన్నాళ్లుగా ఫ్లాపులతో సతమతం అవుతున్న పూరీ జగన్నాథ్ ఇప్పుడు టాలెంటెడ్ హీరో విజయ్ సేతుపతితో కలిసి ఓ ప్రాజెక్ట్ చేసేందుకు సిద్ధమయ్యాడు. ఈ సినిమాను చాలా పకడ్బందీగా ఎలా అయినా హిట్టు కొట్టాలని గట్టిగానే ప్లాన్ చేసారు పూరీ జగన్నాథ్. కొద్ది రోజులుగా ఈ సినిమాకు సంబంధించి అనేక రకాల వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తూ ఉన్నాయి. ఈ సినిమాలో టబు, రాధిక ఆప్టే వంటి హీరోయిన్లు నటించబోతున్నారు అంటూ వార్తలు రాగా, ఆ తర్వాత రాధికా ఆప్టే స్థానంలో నటి నివేదా థామస్ నటించనున్నట్లు ప్రచారం జరిగింది. వీటిపై ఇంతవరకు ఎలాంటి క్లారిటీ లేదు. ఇక ఈ సినిమా షూటింగ్ కోసం హైదరాబాద్ , చెన్నైలలో లొకేషన్లను వెతుకుతున్నారట. ఈ సినిమా షూటింగ్ జూన్ చివరి వారంలో ప్రారంభమవుతుందని తెలుస్తుంది. విజయ్ సేతుపతి, దర్శకుడు పూరి జగన్నాథ్ కలిసి నటిస్తున్న మొదటి చిత్రం కాగా, ఈ మూవీ హిట్ కావడం పూరీ జగన్నాథ్‌కి చాలా అవసరం.







## మల్‌రెడ్డికి బుజ్జగింపులు

### పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :**

మంత్రివర్గ విస్తరణలో చోటు- దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని సోమవారం మంత్రి శ్రీధర్ బాబు తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి తొర్రూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గడిచిన పది సంవత్సరాలు పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ కార్యకర్తలు, పార్టీని కాపాడిన నేత మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు అని ఆయన ఆవేదనను పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఇతర పార్టీ పెద్దలు మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి మాట్లాడారని అన్నారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ నిరుత్సహనికి గురి కాకుడదని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 4 పై ఓవర్ల నిర్మాణానికి శ్రీకారం



**మిర్యాలగూడ, జూన్ 9 అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం బై పాస్ రోడ్డుపై 4 పై ఓవర్ల నిర్మాణాన్ని త్వరగా ప్రారంభించనున్నట్టు రాష్ట్ర రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ లో విలేఖరులతో మాట్లాడుతూ రోడ్డు నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయని ఇక 15 రోజుల్లో ప్రారంభం చేస్తారని ఆయన తెలిపారు. నల్గొండ జిల్లాలో ఒక్క సంవత్సరాం 1600 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం చేపట్టామని ఆయన అన్నారు. మిర్యాలగూడ, నకిరేకల్ నియోజకవర్గంను కలుపుతూ 60 కోట్ల రూపాయలతో డబుల్ రింగ్ రోడ్డు నిర్మించనున్నట్టు ఆయన తెలిపారు. కృష్ణా, గోదావరి నదులపై బనకచర్ల, తమ్మిడిహట్టి ఆనకట్టల నిర్మాణంలో కాంగ్రెస్ అడ్డుకో లేకపోయిందన్న మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలను ఘోష్ కమిషన్ ముందు హరీష్ రావు పూర్తిగా అబద్ధాలు చెప్పారని ఆయన ఆరోపించారు. హరీష్ రావు వ్యాఖ్యలను తిప్పి కొడుతూ చంద్రబాబులాంటి వందబాబులు వచ్చిన బనకచర్ల ప్రాజెక్టును కట్టనివ్వమని ఆయన అన్నారు. బనకచర్లపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన అన్నారు. శ్రీశైలం సొరంగం పనులు సత్వరం పూర్తి చేసి 6 లక్షల ఎకరాలకు నీరందిస్తామన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాక ఇవ్వని హామీలను అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా కెసిఆర్ ఎండబెట్టారని ఆయన ఆరోపించారు. కేసిఆర్ 6 కోట్ల లక్షల రూపాయలు అప్పులు చేసి దివాలా తీయించారని ఆరోపించారు. ఇంకా కెసిఆర్ కు జ్ఞానోదయం కలగలేదని ఆయన తెలిపారు. కేసిఆర్ చుట్టు దెయ్యాలున్నాయని ఆదెయ్యాలెవరో చెప్పాలని కోరారు. ఆయన వెంట మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కె.శంకర్ నాయక్ లున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు విచారణ

### విచారణను రికార్డు చేసిన సిట్ అధికారులు

### ట్యాపింగ్‌తో సంబంధం లేదని

### వెల్లడించినట్లు సమాచారం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావును పోలీసులు ప్రశ్నించారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ నేతృత్వంలో విచారణ చేపట్టారు. దాదాపు గంటన్నరగా ప్రభాకర్ రావును దర్యాప్తు బృందం విచారణ చేసి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తోంది. విచారణ పక్రియను మొత్తాన్ని పోలీసులు వీడియో రికార్డింగ్ పెట్టారు. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ విచారణ జరిగింది. పోలీసులు అడిగిన ప్రశ్నలకు ప్రభాకర్ రావు స్పందిస్తున్నారా, ఏ మేరకు సమాధానాలు ఇచ్చారో తెలియాల్సి ఉంది. మొత్తానికి తెలంగాణ పాలిటిక్స్‌ను షేక్ చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడు ప్రభాకర్ రావు సిట్ విచారణ ముగిసింది. సోమవారం విచారణకు వచ్చిన ప్రభాకర్ రావును జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు విచారించారు. దాదాపు ఎనిమిది గంటల పాటు- కేసుకు సంబంధించిన ప్రశ్నలతో ప్రభాకర్ రావును ఉక్కిరి బిక్కిరి చేశారు. ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు సిట్ అధికారులు. మళ్లీ జూన్ 11న విచారణకు రావాలని ప్రభాకర్ రావును ఆదేశించారు సిట్ అధికారులు. మీరు, ప్రణీత్ రావ్, శ్రవణ్ రావు ముగ్గురు తరచుగా ఎందుకు భేటీ- అయ్యేవారు..? శ్రవణ్ రావు ప్రైవేట్ వ్యక్తి అతనికి ఎస్ఐబీతో సంబంధాలే ఏంటి..? అని పోలీసులు ప్రభాకర్ రావును ప్రశ్నించారు. ప్రభాకర్ రావు మాత్రం తన అఫిడవిట్ లోని అంశాలనే తిరిగి చెప్పినట్లు- తెలిసింది. అసలు తనకు ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధమే లేదని.. ఆధారాలు ఉంటే చూపించాలని ఇన్విస్టిగేషన్ ఆఫీసర్లనే ఎదురు ప్రశ్నించినట్లు సమాచారం. గత ప్రభుత్వంలో ఎస్ఐబీ చీఫ్‌గా పనిచేసిన సమయంలో ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్లు- ఆయనపై ఆరోపణలున్నాయి. ప్రభాకర్ రావు విచారణతో ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని సిట్ బృందం భావిస్తోంది. గత ప్రభుత్వంలో ఎవరు చెబితే ట్యాపింగ్ జరిగిందనే అంశంపై, అలాగే ఎంతమంది రాజకీయ, సినీ ప్రముఖులు, న్యాయమూర్తులు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేశారనే కోణంలో సిట్ ఆయనను విచారించింది. గత ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఆర్థిక సహాయం చేసిన వారి ఫోన్‌లను కూడా ట్యాప్ చేసినట్లు- ప్రభాకర్ రావుపై ఆరోపణలున్నాయి.

# అభివృద్ధి పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలి

### కాంగ్రెస్ కార్యకర్తలకు బిసి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ పిలుపు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల మన్ననలు పొందాలని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపిస్తున్నా, మనం చేసిన మంచి పనులను చెప్పుకోవడంలో తప్పు లేదని, అలా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజల ఆశీస్సులు పొందాలని కోరారు. పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టులను పార్టీ పట్ల అంకితభావం చిత్తశుద్ధితో పనిచేసే వారికి భవిష్యత్తులో ఖచ్చితంగా గుర్తింపు గౌరవం దక్కుతుందని భరోసా ఇచ్చారు. త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ పటిష్టతకు ఇప్పటి నుండే క్షేత్రస్థాయిలో దిగాలని కోరారు.



### సన్న బియ్యానికి ఆదరణ

తెలుగు సంవత్సరాది ఉగాది నుండి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం పేదల పాలిటి పెన్నిధిగా మారిందని, గతంలో రేషన్ బియ్యం తినని వారంతా ఆ బియ్యాన్ని తెచ్చుకొని యావత్ కుటుంబం పండుగ చేసుకుంటుందని ఇలాంటి చిన్న చిన్న ఉదాహరణలు యువతలో బూస్టింగ్ ఇస్తాయని గ్రామీణ ప్రాంత యువతకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరిస్తే ప్రజలు తప్పకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని అన్నారు. నైపుణ్యం కలిగిన యువత భారతదేశాన్ని సమగ్రంగా నిర్మించగలరని, ఈ ఫలితాన్ని పొందేందుకు ఎంత శ్రద్ధాశక్తులు చూపిస్తారో ఆ ఫలితాన్ని పొందేందుకు కూడా ఉపయోగించే పద్ధతుల విషయంలో అంతే శ్రద్ధ చూపాలని రాష్ట్ర అభివృద్ధిలో మన భాగస్వామ్యం ఎంత అని ప్రతి యువకుడు ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరారు

### పెట్టుబడులే లక్ష్యంగా

### ముఖ్యమంత్రి నిరంతర కృషి

రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పెట్టుబడులకు గమ్య స్థానంగా తెలంగాణను ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతున్నారని నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. 2047 నాటికి తెలంగాణను దేశంలో అగ్రభాగాన నిలపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్న నేపద్యంలో యువజన కాంగ్రెస్ నేతలు కూడా ముఖ్యమంత్రికి భరోసా అందజేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ తమ సత్తా చాటి రాష్ట్ర ముఖ్యమంత్రి కి స్థానిక సంస్థలను గిఫ్ట్ గా ఇవ్వాలని కోరారు. రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు గడిచిన ప్రజల ఆకాంక్షల నెరవేరలేదని వాటిని నెరవేర్చే ప్రయత్నాలకు ప్రజా ప్రభుత్వం స్వీకారం చుట్టిందని ప్రజల ఆలోచనలే ఆచరణగా ముందుకు వెళుతుందని సామాజిక తెలంగాణ కోసం బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉప కులాల వర్గీకరణ, ఇందిరమ్మ ఇండ్లు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు 10 లక్షల వరకు ఉచిత వైద్యం, వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రికి పూర్వ వైభవం ఇవన్నీ కాంగ్రెస్ ఖాతాలో ఉన్న అభివృద్ధి పథకాలని వీటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి ప్రచారం చేయాలని నూతి శ్రీకాంత్ గౌడ్ కోరారు. నూతన రాష్ట్రమైన తెలంగాణ గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉందని రాష్ట్ర ప్రజల అభివృద్ధి శ్రేయస్సు మార్గంలో ముందుకు సాగాలని ప్రగతి పనులు అత్యున్నత శిఖరాలు తెలంగాణ అధిరోహించాలంటే యువశక్తి పని చేయవలసిన అవసరం ఉందని ఉద్బోధించారు.

# జర్నలిజంలో చారిత్రాత్మకమైన మార్పులు









### మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి, అక్షిత ప్రతినిధి :**

ఆధునిక యుగంలో జర్నలిజంలో చారిత్రాత్మకమైన మార్పులు వస్తున్నాయని మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం నాంపల్లిలోని మీడియా అకాడమీ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్,మల్కాజ్గిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పాత్రికేయులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు. సాంకేతికతను సమగ్రంగా తెలుసుకుంటే వార్తల సేకరణ సులభం అవుతుందని తెలిపారు, పాఠకుల వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా వార్తలు ఉండాలని, తెలుగు వార్తలను సులువైన భాషలో వ్రాయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రముఖ సంపాదకులు కే. శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిజం గతం, వర్తమానం, భవిష్యత్తు మీడియా ధోరణులు, ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ లలో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లోకి వెళుతున్నాయని తెలిపారు. సీనియర్ పాత్రికేయులు మార్కండేయ మాట్లాడుతూ నూతన టెక్నాలజీని వినియోగించుకొని పాఠకులను ఆకర్షించే విధంగా వార్తలను సేకరించాలని ఆయన వివరించారు. సీనియర్ జర్నలిస్ట్ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ నేర వార్తల సేకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చట్టాలపై అవగాహన ఉండాలని, వార్తలు సేకరించే ముందు నిజనిర్ధారణ చేసుకొని వ్రాయాలని ఆయన సూచించారు. అలాగే నేర వార్తలు వ్రాయడంలో చేయాల్సినవి, చేయకూడని అంశాలపై క్లుప్తంగా వివరిం చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ సెక్రటరీ ఎన్.వెంకటేశ్వరరావు, టియుడబ్ల్యుజె అధ్యక్షులు విరాహత్ అలీ, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు, కార్యదర్శి మోతె వెంకట్ రాంరెడ్డి, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## రవాణా మంత్రి పొన్నం కు తెలంగాణ ఉద్యమకారుల వినతి

### -ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### -తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర నాయకులు బత్తుల సోమయ్య

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం లో గౌడ సంఘం భవనం శంకుస్థాపనకు విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కి తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ఆధ్వర్యంలో ఉద్యమకారులకు అమరవీరుల కుటుంబాలకు భద్రత కల్పించడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమకారులు వినతి పత్రం అందించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ స్పందించి సీఎంతో మాట్లాడి ఖచ్చితంగా ఉద్యమకారులను అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని త్వరలో మీ కోరికలు తీర్చుతామని హామీ ఇచ్చారు. వారికి ఉద్యమకారుల తరఫున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి కృష్ణ అంబాల రామారావు అంగిడి బిక్షం తునికి పార్టీ చారి ఉల్లంగి



పద్మ బోయినపల్లి రామాంజనేయులు ఒడిత్య రాజేష్ నాయక్ బొల్లి కొండ పాపయ్య జంపని అంజయ్య కాలింగ్ గురవయ్య వడ్డేబోయిన వెంకటేశ్వర్లు షేక్ మస్తాన్ సాహెబ్ లక్ష్మీకాంతం రామ్మూర్తి మంగీలాల్ ప్రేమా భాయ్ ధనమ్మ జయమ్మ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

రాజ్యాధికార సదస్సు విజయవంతం చేయండి




వార్త 8లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 10 జూన్ 2025 పేజీలు : 8

# సౌర గిరితో రైతులకు మేలు

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**

విద్యుత్తు వినియోగం లేకుండా, రైతుపై ఏలాంటి ఆర్థిక భారం పడకుండా ఇందిర సౌర గిరి జల వికాస పథకం ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు. గతంలో ఈ పథకాన్ని ఇందిర జల ప్రభ, తదితర పేర్లతో అటవీ ప్రాంతంలోని గిరిజన రైతులకు అమలు చేయడం జరిగిందని, అయితే విద్యుత్తు ద్వారా బోర్లతో సాగునీటిని అందించే పద్ధతి ఉండేదని, ఇందిర సౌర గిరి జల వికాస పథకం కింద రైతులకు ఇలాంటి ఇబ్బందులను తొలగించడం, ముఖ్యంగా ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ ఇందిర సౌర గిరిజల వికాస పథకం దోహదపడుతుందని తెలిపారు.



వార్త 2లో




## హఫీజ్ పేట్ డివిజన్ మొత్తం సమస్యలమయం..

వార్త 8లో




## ఓల్డ్ ఏంఐజి బీసీ మహిళల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం

వార్త 8లో

# మహాలక్ష్మి పథకం ద్వారా లాభాల బాటలో ఆర్టీసీ

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క**



వార్త 2లో



## మల్లన్న స్వామి పరిధిలో 50 గదుల పనులను పరిశీలించిన ఈవో

వార్త 8లో

# మహాలక్ష్మి పథకం ద్వారా లాభాల బాటలో ఆర్టీసీ

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**


ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి.రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర,మహా లక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లాభాల బాటలో కొనసాగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సోమవారం సూర్యాపేట బస్ డిపో నందు ఎలక్ట్రికల్ బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూకాలుష్యంన ంండిపర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొన్ని వాతావరణంను కాపాడుకుంటూ ఆర్టీసీ సంస్థ ముందుకు వెళ్తుందని పొన్నం



ప్రభాకర్ రవాణా శాఖ మంత్రి అయినప్పటినుండి ఆర్టిసి లో సమూల మార్పులు తెచ్చి అనేక సంస్కరణలతో ముందుకు వెళ్ళటం శుభ పరిణామం అని తెలిపారు. గతంలో సామాన్యుడి అవసరాలు తీర్చేందుకు ఆర్టీసీ సంస్థ ఎంతగానో కృషి చేసింది కానీ లాభాలు లేకుండా ఎప్పుడూ నష్టాల బాటలో కొనసాగిందని కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఆర్టీసీ అనే ప్రభుత్వ సంస్థను కాపాడుకునేందుకు, ఆర్థికంగా నిలబెట్టేందుకు తగు చర్యలతో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. పాత బస్సులను, డీజిల్ బస్సులను పక్కకి పెట్టి ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా వాతావరణాన్ని కాపాడుకుంటూ ప్రజలకు సేవ చేసేందుకు సూర్యాపేట డిపోకు 79 ఎలక్ట్రికల్ బస్సులు మంజూరైనాయని వాటిలో ఈరోజు 45 ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.రాష్ట్ర రాజధాని, ఔటర్ రింగ్ రోడ్ లోపల, హైదరాబాద్అనేమహానగరంలో వాతావరణ ఆహ్లాదకరంగా ఉండేందుకు 2800 ఎలక్ట్రిక్ బస్సులను ఏర్పాటుచేసి సామాన్యులకు రవాణా అవసరాలు తీరుస్తూ వాతావరణాన్నికాపాడుకుంటూ ముందుకు వెళ్తుందని అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని ఆడపడుచులు అందరు ఆర్టీసీ బస్సుల ద్వారా రాష్ట్రము లొ ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లేందుకు ఉచితంగా తీసుకెళ్లడం జరుగుతుందని ఇప్పటివరకు 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేశామని వాటి ద్వారా తెలంగాణ ఆడపడుచులు 6088 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని ఆ డబ్బులు ప్రభుత్వం ఆర్టీసీకి నేరుగా జమ చేయడం జరిగిందని దానితో నేడు ఆర్టీసీ ఆర్థికంగా నిలదొక్కుకొని పూర్తి సామర్థ్యంతో రాష్ట్రమంతా బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కాపాడేందుకు మారుతున్న మార్పులను అప్డేట్ చేసుకుంటూ భవిష్యత్ తరాలకు అందించడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలిపారు.రాష్ట్ర రవాణా, బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చుట్టూ సూర్యాపేట నడుమ నల్గొండ అంటూ తెలంగాణ సాయుధ పోరాటం గుర్తు చేసుకుంటూ ప్రజాప్రభుత్వం లో మారుతున్నా కాలానికి అనుగుణంగా, కార్మికుల సంక్షేమం కోరుకుంటూ నేడు సూర్యాపేట డిపో నుండి హైదరాబాద్, నల్గొండ, ఖమ్మం, వరంగల్, కోదాడ లాంటి ప్రాంతాలకి వాతావరణంను కాపాడుకుంటూ 79 ఎలక్ట్రికల్ బస్ లు మంజూరు చేయటం జరిగిందని వాటిలో నేడు 45 ఎలక్ట్రికల్ బస్ లు ప్రారంభం చేయటం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ లో ఎలక్ట్రికల్ బస్ లు నడుస్తున్నాయని త్వరలో నల్గొండ లో కూడా



ఎలక్ట్రికల్ ఛార్జింగ్ పాయింట్ ఏర్పాటు చేసి బస్ లు మంజూరు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు అమ్మగారి ఇంటికి, పుణ్య క్షేత్రాలకి ఉచితంగా ఆర్టీసీ ద్వారా ప్రయాణిస్తున్నారని అన్నారు. ఇందుకు గాను ప్రతి నెల 300 నుంచి 350 కోట్ల రూపాయలు ఆర్టీసీకి ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇస్తున్నారని తెలిపారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా కార్మికుల సంక్షేమం, భవిష్య నిధి, నూతన బస్సులు, కారుణ్య నియామకాలు ఇస్తున్నామని తెలిపారు. గత 10 సంవత్సరాలు ఒక్క నూతన బస్సు గాని,కొత్త ఉద్యోగం గానీ ఇవ్వకుండా ఆర్టీసీని నష్టాల ఊబిలో కురుకొనిపోయేలా చేశారని ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వేలాది కొత్త బస్సులు, ఉద్యోగాలు నియమించటం జరిగిందని అన్నారు.ఆర్టీసీని పరిరక్షించుకుంటూ గ్రామాలకు రవాణా వ్యవస్థ చేరుకునేలా భవిష్యత్తులో కొత్త బస్సులు కొనుగోలుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తంౘ్రి ఈ సందర్భంగా తెలిపారు రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలుష్యం నుండి వాతావరణాన్నికా పాడుకునేందుకు కాలుష్య రహిత ఎలక్ట్రిక్ బస్సులనుఏర్పాటుచేస్తుందని,మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచితంగా సేవలు అందించి ఆర్థికంగా ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి నరసింహ,ఎమ్మెల్యే లు నలమాద పద్మావతి రెడ్డి, మందుల సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డి వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఎక్సక్యూటివ్ డైరెక్టర్లు ఉపేష ఖాన్,వెంకన్న, జేబీఎం సంస్థ ప్రతినిధి ప్రభాకర్, ఆర్టీసీఅధికారులు, ఆర్ ఎం జాన్ రెడ్డి,సిబ్బంది, పాల్గొన్నారు.



# సౌర గిరితో రైతులకు మేలు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

విద్యుత్తు వినియోగం లేకుండా, రైతుపై ఏలాంటి ఆర్థిక భారం పడకుండా ఇందిర సౌర గిరి జల వికాస పథకం ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు. గతంలో ఈ పథకాన్ని ఇందిర జల ప్రభ, తదితర పేర్లతో అటవీ ప్రాంతంలోని గిరిజన రైతులకు అమలు చేయడం జరిగిందని, అయితే విద్యుత్తు ద్వారా బోర్లతో సాగునీటిని అందించే పద్ధతి ఉండేదని, ఇందిర సౌర గిరి జల వికాస పథకం కింద రైతులకు ఇలాంటి ఇబ్బందులను తొలగించడం, ముఖ్యంగా ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ ఇందిర సౌర గిరి జల వికాస పథకం దోహదపడుతుందని తెలిపారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాలైన దేవరకొండ, మిర్యాలగూడ తదితర గిరిజన ప్రాంతాలలోని 14 మండలాలలోఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. గుర్తించిన ఈ 14 మండలాల్లో సుమారు 6800 మంది గిరిజనులను ఇందిర సౌర గిరి జల వికాస పథకానికి గుర్తించడం జరిగిందని , ఆర్ఓఎఫ్ఆర్ కింద గిరిజనులకు పంపిణీ చేసిన భూముల్లో ఈ పథకం కింద సాగు చేసుకునే అవకాశం ఉన్నట్లు ఆమె వెల్లడించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఇందిర సౌర గిరి జల వికాస పథకంపై ఆమె సమీక్షించారు.గిరిజన భూములు వర్షాధారమైనప్పటికి,ఇందిర సౌర గిరి జల వికాస పథకం కింద బోర్ మోటార్ ని ఏర్పాటు చేసి సోలార్ ద్వారా విద్యుత్ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే ఈ పథకం కింద ఒక యూనిట్ కు 6 లక్షలు ఖర్చు చేయడం జరుగుతుందని, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా పొందిన, రెండున్నర ఎకరాల పొలం ఉన్న గిరిజన రైతులకు సోలార్ యూనిట్ ను ఇవ్వడం జరుగుతుందని, మొదటి సంవత్సరం జిల్లాలో 270 మంది గిరిజనులకు ఈ పథకం అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు .జిల్లా స్థాయి కమిటీలో పూర్తిగా చర్చించిన మీదట కార్యచరణ



ప్రణాళికను రూపొందించి మండల స్థాయిలో ప్రణాళిక అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు సంబంధిత మండల ప్రత్యేక అధికారులు సైతం భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆర్టిఐ ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అధికారులను రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు.ఈసీఐఎల్ ద్వారా దివ్యాంగులకు పంపిణీ చేయనున్న మోటార్ బ్యాటరీ సైకిళ్లు,తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి వై.అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, జిల్లా అధికారులు ఉన్నారు.

# నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందిస్తాం...!

## కొమ్మూరి ప్రతాపరెడ్డి, కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి...!!





**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

ఎన్నో ఏండ్లుగా నిరుపేదలు ఎదురుచూస్తు, వారి సొంత ఇంటికలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చబోతుందని... జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పోచన్నపేట, చిన్న రామ చర్ల, గోపాల్ నగర్, బచ్చన్నపేట, అలింపూర్ గ్రామాలలో నిరుపేద లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి కొబ్బరికాయలు కొట్టి, భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే ఏకైక ప్రభుత్వమని అన్నారు. ఆనాడు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఏ ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేకపోయిందని, నేడు చెప్పిన విధంగా ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ అని, నేడు ఇండ్లు రాని వాళ్లకు మళ్లీ ఇండ్లు వస్తాయని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందిస్తుందని అన్నారు. రేషన్ కార్డులు, ఉచిత బస్సు, ఆరోగ్య భీమా, 500 రూపాయలకు సబ్సిడీ సిలిండర్ గ్యాస్, నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం ఇలా అనేక పథకాలను పేదల సంక్షేమం కోసం అందిస్తుందని అన్నారు. ఇంకా ఎన్నెన్నో పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం లో అమలు అవుతాయని తెలియజేశారు. కెసిఆర్ కు ఆ కుటుంబానికి కాళేశ్వరం ప్రాజెక్ట్ ఏటీఎం ప్రాజెక్టుగా మారిందని అన్నారు. తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపెట్టి లక్షల కోట్లు దోచుకున్నారని అన్నారు. ఆనాడు ఉద్యమం సమయంలో జనగామ నియోజకవర్గం ప్రజల పోరాటం గొప్పదని పోరాటం చేసిన జనగామ నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేస్తూ నియోజకవర్గాన్ని రెండు ముక్కలు చేశారని అన్నారు. ఒక ఆఫీస్ కు హుస్నాబాద్, ఒక ఆఫీస్ కు గజ్వేల్ ,ఒక ఆఫీస్ కు సిద్దిపేట, ఒక ఆఫీస్ కు సంగారెడ్డికి వెళ్లవలసిన పరిస్థితి వచ్చిందని, జనగామ ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. జనగామ ప్రజలకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటానని నేరుగా సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు నల్ల నాగుల శ్వేతా వెంకన్న, శివరాజ్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుపు బాలరాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మండల నాయకులు జంగిటి విద్యనాథ్, జిల్లా సందీప్, మసూద్, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, సిద్దుల గుట్ట చైర్మన్ ఆముదల మల్లారెడ్డి, బాలకిషన్, పిన్నింటి నారాయణరెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ఇజ్జగిరి రాములు, ఆరుగొండ పరశురాములు, మాసాపేట రవీందర్ రెడ్డి, చెరుకురి శ్రీనివాస్, అంబాల ఆగయ్య, శ్రీనివాస్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం నాగేష్, అక్కిరెడ్డి శ్రీధర్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, కోడూరి మహాత్మాచారి మండల నాయకులు గుర్రపు బాలరాజు, జ్యోతి భాస్కర్ .దిడిగా రమేష్, కూరాకుల రవి, పోతుల రాములు యాదవ్, పర్వతం యాదగిరి, పస్తం పోశయ్య, చింతల కర్ణాకర్, కోక్కలకొండ బాబు,వద్ది ఎల్లయ్య గంగారబోయిన ఐలయ్య, గంగరబోయిన మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి సదస్సులు పకడ్బందీగా నిర్వహించాలి...!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ఈ నెల మూడో తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న... భూ భారతి సదస్సులు రైతులకు అర్థం అయ్యే రీతిలో పకడ్బందీగా నిర్వహించాలని... సీఎంఆర్ఓ ప్రాజెక్ట్ సిసిఎల్ఏ సెక్రటరీ మంద మకరందు అధికారులను ఆదేశించారు.సోమవారం జనగామ మండలం యశ్వంత్ పూర్ లోని పాఠశాలలో ఏర్పాటుచేసిన భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహణతీరును సెక్రెటరీ ఆర్డీవో గోపి రామ్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. భూ భారతి చట్టం తీసుకొచ్చింది రైతుల కొరకేనని రైతులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. దరఖాస్తులను పరిశీలిస్తూ తెలియనివి ఉంటే అధికారులను అడిగి తెలుసుకోవాలని పొరపాట్లు చేయరాదన్నారు.భూ భారతిలో రైతుల ప్రతి ఒక్క సమస్య పరిష్కరించడం జరుగుతుందని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ గోపిరామ్ తాసిల్దార్ హుస్సేన్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు చస్తుంటే మీకు డబ్బులు కట్టాలా...!

### విద్యుత్ అధికారుల పై మండిపడ్డ కొమ్మూరి...!!

**జరగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, చిన్న రామచర్ల గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం 11 కెవి విద్యుత్ షాక్ తో ఒకరు మృతి చెందారు. గత కొన్ని సంవత్సరాలుగా వర్షాలు వచ్చినప్పుడు ఇంటికి ఎర్త్ రావడం, కరెంటు వైర్లు తెగి పడడం లాంటివి జరగడంతో ప్రజలు ఆందోళనలకు గురవుతున్నారు. ఈ విషయాన్ని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మురి ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో... వారు ఏ ఈ, ఈ డి లతో చరవాణిలో మాట్లాడారు. ఆరు లక్షల ఇరవై రెండు వేల రూపాయలు ఇష్టమేంట్ స్టేట్మెంట్ ఇవ్వడం జరిగిందని, ఆ డబ్బులు కడితే అట్టి కరెంటు లైన్ ను తొలగించడం జరుగుతుందని... వారు తెలియజేశారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... బుడగజంగాలు, బహుజనులు అంత డబ్బును ఎట్లా కడతారు వారు పేదవారు. పేద ప్రజలు అంత డబ్బును చెల్లించలేరు కాబట్టి ఆ డబ్బులను ప్రభుత్వ నిధులతో విద్యుత్తు లైను తొలగించాలని , ప్రజలు చస్తుంటే మీకు డబ్బులు కట్టలనా అని వారిపై గరం అయ్యారు. రెండు నెలలలో విద్యుత్ లైన్ తొలగించాలని ఎక్కడికైనా సరే నేను వస్తానని వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో మైనారిటీలకు సముచిత స్థానం కల్పించని మంత్రి వర్గ విస్తరణ

### బిఆర్ఎస్ పార్టీ డిండి పట్టణ యూత్ అధ్యక్షులు ఎండీ రషీద్


**డిండి / అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలే వెలువడిన మంత్రి వర్గ విస్తరణలో మైనారిటీలకు సముచిత స్థానం కల్పించలేదని బిఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ అధ్యక్షులు ఎండీ రషీద్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటీల కోసం ఏ ఒక్క పథకం కూడా ప్రవేశ పెట్టలేదన్నారు.మైనారిటీ మహిళల కోసం ఉచిత కుట్టు మిషన్లు పొందేందుకు దరఖాస్తు స్వీకరించి 10 నెలలు గడిచినా నేటి కి లబ్దిదారుల ఎంపిక చేయలేదు. షాదీ ముబారక్ పథకానికి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు సంవత్సరం దాటిన చెక్కులు అందటం లేదని, సీఎం ఓవర్సీస్ ఉపకార వేతనాలకు ధరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు కోర్సు ముగిసినప్పటికీ ఉపకార వేతనాలు అందక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు అయన తెలిపారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ విడుదలకు మోక్షం కలగటంలేదని, మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాల, మైనారిటీ స్టడీ సర్కిళ్లు అందని ద్రాక్షగానే మిగిలాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు కావొస్తున్న మైనారిటి శాఖకు మంత్రిని కేటాయించలేదని,తద్వారా మైనారిటీ సమస్యలు ఆలకించే నాథుడే కరువయ్యాడన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖకు నేటివరకు ఐఏఎస్ హోదా కలిగిన అధికారి లేదని,కామారెడ్డి మైనారిటీ డిక్లరేషన్ కలగానే మిగిలిందన్నారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి మైనార్టీల సమస్యల పట్ల దృష్టి సారించి మైనారిటీలకు అండగా నిలిచి సముచిత స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.



# పారిశుద్ధం పడకేసినట్లేనా..? పారిశుద్ధంపై దృష్టి సాధించాలి..

## ఎస్ ఆర్ నాయక్ నగర్ లో దోమల బెడద. కాలనీలో గుంతల మాయంగా రోడ్లు.. సమస్యలు పరిష్కరించాలంటూ. ప్రజావాణిలో ఫిర్యాదు పత్రం అందజేత..ఎస్ఆర్ నగర్ కాలనీవాసులు..




**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణిలో సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్ లో పారిశుధ్య పనులు సరిగా చేయకపోవడంతో ఎక్కడకక్కడ చెత్త చెదారం ఎక్కువగా ఉండటం సరైన సూపర్వైజర్ లేక కాలనీ అపరిశుభ్రంగా తయారవుతుంది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు కాలనీవాసులు మున్సిపల్ ఉప కమిషనర్ నరసింహన్ దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్య పరిష్కరించాలని వచ్చేది వర్షాకాలం కాబట్టి ఇప్పుడే సరిగా లేకపోతే అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంది కాబట్టి శానిటేషన్ మీద పూర్తిగా దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కాలనీవాసులు ఉప కమిషనర్ ని కోరారు.సానుకూలంగా స్పందించిన ఉప కమిషనర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇటువంటి ఘటనలు ఎక్కడ ముందు ముందు జరగకుండా ఫిర్యాదులు రాకుండా చేయాలని అధికారులను కోరారు...దోమల మందు ఫాగింగ్ మరియు స్ప్రే మందు సరిగా కొట్టడం లేదని దీనిపై కూడా చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ధర్నా నిర్వహిస్తామని కాలనీవాసులు ఆరోగ్యంగా ఉండేటట్టు దోమలు ఎక్కువ కాకుండా చూడాలని ఉప కమిషనర్ నరసింహ ని కోరగా వెంటనే ఎంతమాలజీ అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి పార్కులో గతంలో బోర్ వేసేటప్పుడు వాకింగ్ ట్రాక్ తవ్వి మళ్లీ నిర్మించకుండా గుంతల గుంతలుగా ఉండటం వలన వాకింగ్ చేసే వారికి ఇబ్బందికరంగా మారింది . ఈ సమస్య కూడా పరిగణలో తీసుకుని వెంటనే ఆ ట్రాక్ను రిపేర్ చేయాలని కోరడం జరిగింది. అలాగే పార్క్ సెక్యూరిటీ రూమ్ పెచ్చులు ఊడిపోవడం వలన వచ్చేది వర్షాకాలం కాబట్టి ఆ రూమ్ కూలిపోయే అవకాశం ఉంది కావున దాన్ని కూడా కొత్త రూమ్ నిర్మించాలని ఉపక కమిషనర్ ని కోరడం జరిగింది. అట్టి పార్కులో ఎంట్రెన్స్ బోర్డు కూడా ఊడిపోవడంతో నూతన బోర్డు నిర్మించాలని ఉప కమిషనర్ ని కోరడం జరిగింది. స్పందించిన కమిషనర్ అక్కడ ఉన్న ఈఈ గణేష్ తో మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుబ్బల లక్ష్మీనారాయణ, ఆలూరి వెంకట శేషాచారి, పివి భాస్కర్ రెడ్డి, పూర్ణచంద్రగుప్త, కూరపాటి ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

## తహశీల్దార్ శేషగిరిరావు



**అడ్డగూడూరు,అక్షిత ప్రతినిధి :**

భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని భూ సమస్యలు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ శేషగిరిరావు అన్నారు. అడ్డగూడూరు మండల పరిధిలోని రాపాక (డి)గ్రామంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ భూ సమస్యలు ఉన్న రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. రైతులు రెవిన్యూ సదస్సులో ఇచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.రైతులు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ నరసింహారావు, రెవిన్యూ అధికారులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్ని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకి సేవ చేయటమే ఉద్యోగుల భాద్యత అని, అధికారులు ప్రజల కొరకు అందుబాటులో ఉండి పని చేయాలని ఒకవేళ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు సిబ్బందితో సమావేశం నిర్వహించి విధులు , రిజిస్టర్ ల నిర్వహణ, ఫైల్స్ సరైన పద్ధతిలో నిర్వహించెందుకు దిశా నిర్దేశం చేయాలని సూచించారు.భూ సమస్యలకి సమబందించిన ధరఖాస్తులు సమర్పించేందుకు జిల్లా స్థాయి ప్రజావాణి కి రావాల్సిన అవసరం లేదని జూన్ 20 వరకు ప్రతి గ్రామం లో రెవిన్యూ అధికారులచే రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని భూ సమస్యలు ఏమైనా ఉంటే ఆ గ్రామాలలో జరిగే రెవిన్యూ సదస్సులు లో అన్ని డాక్యుమెంట్స్ జత చేసి ధరఖాస్తులు సమర్పించాలని సూచించారు.కోదాడ మండలం రామలక్ష్మీపురం గ్రామానికి చెందిన మీగడ నర్సింహరావు కుమారుడు చరణ్ కుమార్ భవిత కేంద్రం ద్వారా విద్యను బోధించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గ్రౌండ్ లెవెల్ వాటర్ ఎ స్థాయిలో ఉందో అటవీ శాఖ ద్వారా వర్షం నీటి వినియోగం,వ్యవసాయ శాఖ ద్వారా ఎ పంటలకి ఎంత నీరు వినియోగిస్తున్నారో,ఉద్యానవన శాఖ ద్వారా డ్రిప్ట్, మైక్రో ఇరిగేషన్ వివరాలు,నీటిపారుదల ద్వారా చెక్ డ్యామ్ ల వివరాలు,ఆర్డబ్ల్యూఎస్ ద్వారా బోర్ వెల్స్ వివరాలు, ఇండస్ట్రీస్ ద్వారా పరిశ్రమలు ఎంత నీరు నియోగిస్తున్నారో,పంచాయతీరాజ్ మున్సిపాలిటీ లు గ్రౌండ్ వాటర్ రిసోర్స్ వివరాలు 15:రోజులలో సమర్పించాలని ఆదేశించారు.ప్రజావాణిలో భూ సమస్యలకి సంబందించి 31,ఎంపిడిఓలకి 11,హౌసింగ్ శాఖకి 4,సంక్షేమ శాఖకి సంబంధించి 3,మిగిలినా 15 దరఖాస్తులు వివిధ శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 64 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకి పంపటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి వి వి అప్పారావు, డిఇఓ అశోక్, డి పి ఓ యాదగిరి,సిపిఓ కిషన్,డి డబ్ల్యూ ఓ నరసింహారావు, డి సి ఓ పద్మ వెల్ఫేర్ డీఏవో శ్రీధర్ రెడ్డి సంక్షేమ అధికారులు శంకర్ శ్రీనివాస్ నాయక్ జగదీశ్వర్ రెడ్డి, గఅధికారులు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు



# భూ భారతి సదస్సులో రైతుల సమస్యల పట్ల ఎమ్మార్వో కు వినతి పత్రం

## తాజామాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

సోమవారం కొమురవెల్లి మండలంలోని రసలాబాద్ గ్రామంలో మధ్యాహ్నం 03:00 గంటల సమయంలో భూ భారతి సదస్సులో గ్రామంలోని 257 సర్వే నంబర్లు భూధాన్ భూమిలో మోకాపై ఉన్న రైతులందరికీ పట్టాలివ్వాలని కోరడం జరిగింది. మరియు రైతుల వివిధ సమస్య ల పట్ల రాసూలబాద్ గ్రామ మాజీ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి గౌడ్ కొమురవెల్లి ఎమ్మార్వో జి.దివ్యకి వినతి పత్రం అందజేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ మేరు కృష్ణ గౌడ్, కొమురవెల్లి మండల డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాలరావు, రెవిన్యూ స్టాఫ్, మరియు గ్రామ రైతులు గ్రామస్తులు సుమారు 30 మంది వరకు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...!

## జిల్లా అదనపు కలెక్టర్ లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్...!!







**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రత్యేక ఉప కలెక్టర్ లు సుహాసిని, హనుమాన్ నాయక్ లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు వివిధ సమస్యల గురించి వినతులు ఇచ్చేందుకు వచ్చిన వారి నుంచి వివరాలను తెలుసుకొని, తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా (64) అర్జీలను వారు స్వీకరించారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తగిన చర్యలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటిని పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. జనగామ మండలం, పెంబర్తి గ్రామానికి చెందిన సంకటి పార్వతమ్మ, తన 28 గుంటల వ్యవసాయ భూమికి సంబంధించి భూ రికార్డులను సవరించి, పట్టాదారు పాస్ బుక్ లు మంజూరు చేయగలరని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. లింగాల ఘనపురం మండలం, నెల్లుట్ల గ్రామానికి చెందిన ఉప్పల సాగర్, తన సర్వే నంబర్ 234, 237, 238, 240, 241, 242, 243/%ూ, 249, 250, 251, 257/ూ, 258, 260/ూ%, 261, 262 భూములకు సంబంధించి ఆర్ఓఆర్ ప్రొసీడింగ్ లు, 1బి, 7బి రికార్డులు జారీ చేయుట గురించి విన్నవిస్తూ దరఖాస్తు చేసియున్నారు. జనగామ మండలం, వెంకీర్యాల గ్రామానికి చెందిన నీల సత్తమ్మ, తన 29 గుంటల భూమిని తన అక్క కుమారుడు మోసం చేసి పట్టా చేయించుకొని, ఇబ్బందులు పెడుతున్నాడని, అటువంటి వారిపై చర్యలు తీసుకొని, తనకు తన భూమిని ఇప్పించి, న్యాయం చేయగలరని మనవి చేస్తూ అర్జీ ద్వారా కోరారు. లింగాల ఘనపురం మండలం, కుందారం గ్రామానికి చెందిన సాయిలు, తన 27 గుంటల భూమి, అలాగే 23 గుంటల భూమి డిజిటల్ పెండింగ్ లో ఉందని, వాటిని సవరించి, పీపీబిలో ప్రింటింగ్ ఇప్పించుట గురించి అర్జీ చేశారు. తరిగొప్పుల మండలం, కనీలకుంట గ్రామానికి చెందిన కలకుంట్ల నర్సింహులు, తన ఒక ఎకరం 20 గుంటల భూమిని కబ్జా చేయుటకు ప్రయత్నించడమే కాకుండా అక్రమ పద్ధతిలో అదనంగా భూమి రికార్డును నమోదు చేయించుకున్న వారిపై తగు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వినతిపత్రం సమర్పించనైనది. ప్రజావాణి అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లు జిల్లా అధికారులందరితో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ.. సీఎం ప్రజావాణి అర్జీలను, జిల్లా ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలన్నారు. అదే విధంగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అదే విధంగా రేషన్ కార్డుదారులకు తెలియజేయునది ఏమనగా జూన్ మాసంలో మూడు నెలలకు సంబంధించి (జూన్, జులై, ఆగస్టు) రేషన్ బియ్యం సరఫరా చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడం జరిగిందని, ఈ మూడు నెలల రేషన్ బియ్యం ఈ నెల 30వ తేదీ వరకు ఇవ్వడం జరుగుతుందని, కావున రేషన్ కార్డుదారులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఈ ప్రజావాణిలో మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీపీవో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీసీఎస్ఓ సరస్వతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు తెచ్చుకోండి

## -జేఏసీ జనరల్ సెక్రెటరీ ఏలూరి శ్రీనివాసరావు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలో ఎస్సీ వెల్ఫేర్ ట్రైబల్ వెల్ఫేర్ బీసీ వెల్ఫేర్ సంక్షేమ శాఖలలో నూతనంగా నియమితులైన 27 మంది వసతి గృహ సంక్షేమ అధికారులు తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో టీజీవో రాష్ట్ర అధ్యక్షులు టిజిఈ జేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ నూతనంగా ప్రభుత్వ ఉద్యోగంలోకి వచ్చిన మీరందరూ మంచి పేరు తెచ్చుకోవాలని పేద విద్యార్థులకు సేవ చేసే అవకాశం మీకు రావడం అదృష్టంగా భావిస్తూ వారికి అన్నివేళలా అందుబాటులో ఉంటూ మీయొక్క సర్వీసును అందించాలని ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా ఉద్యోగాన్ని చేస్తూ మంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు తెచ్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిహెచ్డబ్ల్యువోస్ ఫోరం ఖమ్మం జిల్లా కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు కోశాధికారి కే.తిరుపతిరావు ఎన్ విజయ జి కరుణాకర్ బాలాజీ బాలు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం.

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

సోమవారం కొమురవెల్లి మండలం లో 4 వ విడత సామాజిక తనిఖీ మండల స్థాయి ప్రజా వేదిక నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా 01.04.2024 నుండి 31.03.2025 వరకు అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పథకం లో 1.97 కోట్ల రూపాయలు ఖర్చు చేసిన నిధులపైన ఆడిట్ నివేదిక సమర్పించడం జరిగింది. ఈ ఆడిట్ లో ఎలాంటి నిధుల దుర్వినియోగం జరగలేదని, అక్కడక్కడా మస్టర్ కొట్టివేతలపైన 8000 రూపాయలు వరకు సంబంధిత ఎఫ్ఏ లపైన ఫైన్ వేయడం జరిగింది అని కొమురవెల్లిఎంపీడీఓ శ్రీనివాస్ వర్మ తెలియజేయడం జరిగింది. ఇట్టి ప్రజా వేదిక కార్యక్రమం నకు అడిషనల్ డిఆర్డీఓ శ్రీనివాస్ గౌడ్,ఏపిడి శివాజి, జేక్యూసిఓ సంతోష్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్ వర్మ,మరియు అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎఫ్ఏ లు, మరియు ఈజీఎస్ సిబ్బంది హాజరు అయ్యారు.






# శ్రీ చైతన్య టెక్నో కార్పొరేట్ స్కూలు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**దేవరకొండ / అక్షిత ప్రతినిధి :**

దేవరకొండ పట్టణంలోని ముదిగొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న తెలంగాణ ఖమ్మం శ్రీ చైతన్య టెక్నో కార్పొరేట్ స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని బాబురావు నాయక్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుణ్ కృష్ణ బార్ రెస్టారెంట్ సాయి రమ్య ఫంక్షన్ హాల్ ఈ రెండిటి మధ్యలో ఏర్పాటు చేయడం ఎంతవరకు సమన్వయం అని ఆయన అన్నారు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇట్టి పాఠశాల యాజమాన్యం ప్రజలను శ్రీ చైతన్య టెక్నో స్కూల్ అంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు ఈ విషయం స్థానిక ఎంఈఓకి తెలవకుండానే ఇలా జరుగుతుందా అని ఆయన అన్నారు. ఇలా జరుగుతున్న ఎంఈఓ ఎందుకు పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు బారు రెస్టారెంట్ ఫంక్షన్ హాల్స్ మధ్యలో స్కూలు కనీసం 100 మీటర్ల దూరం కూడా లేదు అలాంటి స్కూల్ పై ఎందుకు ఎంఈఓ చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్రలో నుండి మేలుకొని తక్షణమే అట్టి స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకొని ఎస్టి ఎస్సీ బీసీ మైనార్టీ విద్యార్థులు మోసపోకుండా అధికారులు ప్రజా ప్రతినిధులు అడ్డుకొని న్యాయం చేయాలని కోరారు. లేనియెడల విద్యాశాఖకు కమిషనర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.



# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ






## గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి

## మెనూ ప్రకారం బాలింతలకు పౌష్టిక ఆహారం (డైట్) అందించాలి

## పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా జరగాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు. వరంగల్ లోని సికేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సోమవారం ఆకస్మికంగా సందర్శించి ఇన్ పేషంట్, ఔట్ పేషంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవల గదులతోపాటు ల్యాబ్ లతో పాటు పలు విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సేవలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఐపి, ఓపీ సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలు నవజాత శిశువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలను అందించాలన్నారు. సాధారణ ప్రసావాలు పెంచాలని అన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలతో అందుతున్న వైద్యం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు.శానిటేషన్ వ్యవస్థ మెరుగుపరచాలని, సెప్టిక్ ట్యాంక్ వేగవంతంగా శుభ్రం చేయాలన్నారు.ఈ సందర్భంగా బాలింత పళ్ళెంలో భోజనాన్ని గమనించిన కలెక్టర్ మెనూ పాటించకపోవడం పై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఖచ్చితంగా మెనూ పాటిస్తూ బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని (డైట్) అందించాలని ఆదేశించారు. అన్నపూర్ణ భోజనం క్యాంటీన్ ను ఆసుపత్రి బయటకు మార్చాలని ఆస్పత్రి ఇరువైపులా వెంటనే సీసీ కెమెరాలు అమర్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఆర్ ఎం ఓ లు డాక్టర్ మురళి, డాక్టర్ రమేష్, డాక్టర్ సత్య జిత్ రే , వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు కోట అభివృద్ధికీ ప్రత్యేక కృషి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

గ్రేటర్ వరంగల్ 37వ డివిజన్ తూర్పు కోట ముదిరాజ్ కమ్యూనిటీ హాల్, యాదవ వాడ సీసీరోడ్స్, డ్రైన్స్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ గుండు సుధారాణి,మాజి ఎమ్మెల్సీ కొండా మురళీతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ అధ్యక్షత వహించగా అతిథులు మాట్లాడుతూ, ముదిరాజ్ భవన్ సంగరబోయిన ఇంద్రసేన స్మారక భవన్ కు 20లక్షల తో పాటు మరో 20లక్షలు మంజూరు చేయిస్తామన్నారు. తూర్పు కోట అభివృద్ధి కీ ప్రత్యేక నిధులతో సంపూర్ణ అభివృద్ధి కీ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు మాజీ కార్పొరేటర్ లు,కాంగ్రెస్ నాయకులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరణ



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొని రెవిన్యూ అధికారులతో కలిసి రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యెల్సొజు చామంతి నరేష్ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలు చేసిందన్నారు . గత ప్రభుత్వం ధరణి ని అడ్డం పెట్టుకొని అనేక అక్రమాలకు పాల్పడిందన్నారు. రైతులందరూ భూ భారతి చట్టాన్ని ఉపయోగించుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, రెవిన్యూ సిబ్బందులు , రైతులు పలువురు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**దేవరకొండ / అక్షిత ప్రతినిధి :**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ యువజన సంఘాలను బలోపేతం చేయడానికి జిల్లా నియోజకవర్గం పట్టణం మండలం గ్రామం వార్డు నూతన కమిటీలను ప్రకటించుటకు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఇట్టి ఆదేశాలను గౌరవిస్తూ నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ ఎర్ర ఆంజనేయులు అధ్యక్షతన నూతన కమిటీలను ఏర్పాటు చేయుటకు సమావేశం ఏర్పాటు చేసి అట్టి సమావేశంలో ఉత్సాహవంతులైన ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ మరియు క్రిస్టియన్ సామాజిక వర్గాల పట్ల సమాజం పట్ల సామాజిక అవగాహన కలిగి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సిద్ధాంతాల పట్ల ఉద్యమ నేపథ్యం కలిగి ఉన్న నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని నియమించారు జిల్లా కార్యదర్శిగా సలికినేని జీవ దేవరకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కొండ్ర పల్లి నగేష్ దేవరకొండ మండల అధ్యక్షులుగా సలికినేని సాలయ్య చందంపేట మండల అధ్యక్షులుగా నాగిళ్ల వెంకటయ్య కొండమల్లేపల్లి మండల అధ్యక్షులుగా కూర శ్రీకాంత్ ను నియమించి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మా పై నమ్మకంతో మాకు బాధ్యతలు ఇచ్చిన జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్ నియోజకవర్గం ఇన్చార్జి ఎర్ర ఆంజనేయులు కు ప్రత్యేకమైన జై భీమ్ లు తెలుపుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం బలోపేతానికి కంకణ బద్ధులై పని చేస్తామని తెలిపారు.



# ప్రభుత్వ సీకేఎం ప్రసూతి ధవాఖనను సందర్శించిన కలెక్టర్ డా,సత్య శారద

## దవాఖాన నిర్వహణ తీరు పై ఆగ్రహం

**వరంగల్, అక్షిత బ్యూరో:**



వరంగల్ గుట్టకింది దవాఖాన (సీకేఎం హాస్పిటల్)ను వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ఆకస్మికంగా సందర్శించారు. సోమవారం హాస్పిటల్ లో నిర్వహిస్తున్న పలు పనులను ఆమె పరిశీలించారు. ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ నిర్మాణ పనులను, శానిటేషన్ నిర్వహణ పనులను త్వరగా పూర్తి చేయాలని వైద్యాధికారులు ఆదేశించారు. అనంతరం ఆపరేషన్ థియేటరు, ఐసీయూ విభాగాలను పరిశీలించారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మహిళలకు అందిస్తున్న డైట్ తీరుపై కలెక్టర్ సత్య శారద తీవ్రంగా మండిపడ్డారు. అసలు డైటీషియన్, వైద్యుల సూచనలు లేకుండా ఇష్టారీతిన భోజనం అందించడం పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.డైట్ నిర్వహణకు సంబంధించిన పూర్తి సమాచారం తో సాయంత్రం కలెక్టరేట్ కి రావాలని అధికారులను ఆదేశించారు. నవజాత శిశువుల వార్డు ను పరిశీలించి పిల్లల సంఖ్య, అందుతున్న సేవల వివరాల రికార్డు లను పరిశీలించారు. పారామెడికల్ టెస్టుల కోసం ప్రైవేట్ సెంటర్స్ ను ఆశ్రయించకుండా, వెంటనే పారా మెడికల్ టెస్టులు కొనసాగేలా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులను ఆదేశించారు. హాస్పిటల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా స్వశక్తి క్యాంటీన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో సీకేఎం హాస్పిటల్ ఆర్.ఎం.ఓ డా. మురళి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి

**– ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్**




**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యా వ్యాపారాలు అరికట్టాలని విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ అన్నారు.సోమవారం రామన్నపేట మండలంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు వీడియో ఫిజియన్ తీసుకుంటూ పిల్లల తల్లిదండ్రులను మోసం చేస్తూ వేల రూపాయలు అడ్మిషన్ల కోసం ఫీజు తీసుకోవడం జరుగుతుంది ఇలాంటి అన్నట్టు లేకుండా ప్రైవేటు విద్యాసంస్థల్లో బుక్స్ లో యూనిఫామ్స్ టైమింగ్ లో అమ్ముతున్నారు విద్యను వ్యాపారంగా చేసుకుని వేలాది రూపాయలు సంపాదించుకుంటున్నారు విద్యార్థులు చట్టాన్ని ప్రకటబందిగా అమలు చేయాలని తీసుకోవాలని విద్యార్థులకు అమ్మకుండా అరికట్టాలని విద్యా వ్యాపారం అరికట్టాలని విద్యా వ్యాపారం చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలకు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు నేను యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షురాలు గాయత్రి మండల కమిటీ సభ్యులు గట్టు నరేష్ బత్తిని సందీప్ శివ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపివేసి శాంతి చర్చలు జరపాలి

## కాకతీయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమవేశంలో ఎమ్మెల్యే నాయిని

**వరంగల్, అక్షిత బ్యూరో:**



కాకతీయ విశ్వవిద్యాలయంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డిఆది వాసి గిరిజన బిడ్డలపై ఆపరేషన్ కగార్ పేరుతో మధ్య భారత ప్రాంతాల్లోని అమాయకపు ఆదివాసీ బిడ్డలను కాల్చి చంపడం దారుణమని అన్నారు.యూనివర్సిటీ విద్యార్థులు శాంతి చర్చలు జరపాలని డిమాండ్ సమర్థిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ పక్షాన కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూన్నామని చెప్పారు.బీజేపీ ప్రభుత్వానికి ఒకే ఒక్క దౌర్భాగ్యం ప్రశ్నించే గొంతులను, విభిన్నమైన జీవనశైలిని అణగదొక్కడమే లక్ష్యంగా ఉందని.ఆపరేషన్ కగార్ అనే పేరు పెట్టుకుని గిరిజనులను లక్ష్యంగా చేసుకోవడం అనేది ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి నిదర్శనమన్నారుబీజేపీ ప్రభుత్వానికి గిరిజనుల జీవితాలకు విలువ లేదని,వారు అడవిలో ఉన్నారనే కారణం చేత మారణకాండలో అమాయకులను చంపడం దుర్మార్గమైన ఆలోచన అని మండిపడ్డారు.ఒక అభివృద్ధి చెందుతున్న ప్రజాస్వామ్యంలో ఈ విధమైన సంహార రాజకీయాలకు తావు లేదని అన్నారు. గిరిజనులకు గుండెచప్పుడు ఉన్నంతవరకూ,వారికి ఆకాశాన్ని తాకాలన్న ఆశ ఉన్నంతవరకూ,వారి మీద తుపాకీ గురిపెట్టే ప్రతి దుష్ట శక్తికి మేము ఎదురు నిలుస్తామని భరోసా ఇచ్చారు.ఆపరేషన్ కాగర్" తక్షణం నిలిపేయాలన్నారు.గిరిజనులపై దాడులు మానేయాలని శాంతియుత చర్చలతో పరిష్కార మార్గాలను అన్వేషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసీసీ అధికార ప్రతినిధి కుచన రవళి,కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్,యూనివర్సిటీ విద్యార్థి విభాగ నాయకుడు అలువాల కార్తీక్,యువజన కాంగ్రెస్ నాయకుడు తోట పవన్,పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రమేష్ చందర్,భరత్ బచావో వెంగళ్ రెడ్డి,విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన,,మాల మహానాడు నాయకులు

**డిండి/ అక్షిత ప్రతినిధి '**

డిండి మండలం నిజాం నగర్ గ్రామానికి చెందిన లక్మల్ల మణెమ్మ భగవంతు దంపతుల కుమారుడు ప్రభు కుమార్ గ్రేసి వివాహం దేవరకొండ పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహా మహోత్సవ వేడుకల్లో మాల మహానాడు రాష్ట్ర నాయకులు బహుజన మేధావి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ యేకుల రాజారావు,మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతం సైదులు, డివిజన్ ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, మాల మహానాడు దేవరకొండ మండల అధ్యక్షులు బత్తుల దినా కర్,ఎర్ర వెంకటయ్య, నల్లవెల్లి వెంకటయ్య, నారీమల్ల మనోహర్, రవికుమార్, ఆశీర్వాదం, ఇర్మియ, బత్తుల పౌలు, బాబు, నూనె నరేష్, గోరటి వేణు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం లో బీసీ రిజర్వేషన్ బహుజన రాజ్యాధికార సదస్సు విజయవంతం చేయండి

## -నేడు తీన్మార్ మల్లన్న ఖమ్మం రాక

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మంలోని ఎంబి గార్డెన్ లో నేడు జరిగే బీసీ రిజర్వేషన్ బహుజన రాజ్యాధికార సదస్సు జయప్రదం చేయాలని పూలే అంబేడ్కర్ అధ్యయన వేదిక నిర్వాహకులు పిలుపునిచ్చారు.నిన్న ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా కులం ఆధారంగా వచ్చిన పేదరికం సామాజిక అసమానతలను రూపుమాపాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనాభా ప్రాతిపదికన రావాల్సిన రాజకీయ ఆర్థిక సామాజిక వాటాల కోసం రాజ్యాంగబద్ధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు దక్కాల్సిన వాటాలను దక్కించుకోవడం కోసం ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. బీసీలకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బిసి చైతన్యాన్ని ప్రదర్శించే దిశగా రాజకీయాలకు అతీతంగా జరిగే బీసీ రిజర్వేషన్, బహుజన రాజ్యాధికార సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం బైపాస్ రోడ్డు ఎఫ్ సిఐ గోడం పక్కన ఉన్న ఎంబి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నేడు మధ్యాహ్నం 2 గంటలకు జరిగే ఈ సదస్సును విజయవంతం చేయాలని అందుకు బీసీలంతా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సదస్సుకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా హాజరవుతుండగా గౌరవ విశిష్ట అతిథిగా జస్టిస్ చంద్రకుమార్ హైకోర్టు జడ్జి బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షులు ఓయూ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు డి రాజారాం యాదవ్ ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ మాధవ్ రజిని కుమార్ సుంకర శ్రీను, కూరాకుల నాగభూషణం జానయ్య యాదవ్ పసుపులేటి నాసరయ్య తో పాటు పలువురు వక్తలు ఈ సభలో ప్రసంగించినట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో పసుపులేటి నాసరయ్య పాల్వంచ రామారావు పెళ్లూరి విజయ్ కుమార్ లింగన బోయిన లక్ష్మణ్ పెద్దప్రోలు కోటేశ్వరరావు టీవీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# హఫీజ్ పేట్ డివిజన్ మొత్తం సమస్యల మయం..

## బీజేపీ హఫీజ్ పేట్ కంటెస్టెడ్ కార్పొరేటర్ అనూష మహేష్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ లో రోడ్లు, విధి దీపాలు, డ్రైనేజీ సమస్యలు ముఖ్యంగా రోడ్లను ఆక్రమించడం వల్ల అంబులెన్స్ మరియు వాహనాలు పోయే పరిస్థితి అక్కడే లేవు మరియు అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారాని బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ చందానగర్ జీహెచ్ఎంసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డి కి వినతి పత్రం అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హఫీజ్ పేట్ డివిజన్ మొత్తం సమస్యలమైయం అయ్యింది అన్ని అన్నారు.ఈ యొక్క సమస్యలను అధికారులుగాని,నాయకులు గాని పట్టించుకవడం లేదని అన్నారు.ఇకనైనా నాయకులు, అధికారులు మేలుకొని ప్రజల సమస్యలను పరిష్కరించే విదంగా పనిచైయండి అన్ని అన్నారు.లేని పక్షంలో ప్రజా పోరాటం తప్పదు అన్ని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్,నవీన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ ఏంఐజి బీసీ మహిళల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం

## పాల్గొన్న పటేల్ కృష్ణ, నర్సింగ్ రావు, లలిత రాణి

శేరిలింగంపల్లి, అక్షిత ప్రతినిధి.. బీసీ కులాల, బీసీ సంఘాల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంఘాల నిర్మాణంలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్ మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలుగా యు.సంగమ్మకు త్వరలో నియామక పత్రం అందుకోనున్నారు. అన్ని డివిజన్ ల నుండి హైదరాబాద్ పట్టణం వరకు ప్రతి గ్రామం బస్తి, కాలనీలో గల్లీ గల్లీకి బీసీ సంఘాలు ఏర్పాటు చేసే క్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ బండారి రమేష్ యాదవ్, బేరి రామచంద్ర యాదవ్ బృందం ఆదేశాలతో శేరిలింగంపల్లి డివిజన్ ఓల్డ్ ఏంఐజి మహిళా సంక్షేమ సంఘం కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి శేరిలింగంపల్లి డివిజన్ మహిళా సంఘం అధ్యక్షురాలుగా సంగమ్మని నియమించాలని సమావేశంలో నిర్ణయించడం జరిగింది. మహిళలందరు ముందుకొచ్చి మహిళా సంఘాలు ఏర్పాటు చేసుకోవడం శుభసూచకం అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యనాయకులు మాట్లాడుతూ.. మహిళలు అందరు ఏకం కావాలి అని, ఏకమైతేనే సమస్యలు దూరం అవుతాయి, 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని, ఐక్య వేదిక ఆధ్వర్యంలో బీసీల ఐక్యమత్యంతో రాజ్యాధికారం సాధించుకుందాం అని అన్నారు. అనంతరం త్వరలో అధ్యక్షురాలుగా నియామకం అందుకోబోతున్న సంగమ్మకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పటేల్ కృష్ణ, బిసి సంఘం ఉపాధ్యక్షులు నర్సింగ్ రావు ముదిరాజ్, మహిళా సంఘం కోఆర్డినేటర్ లలిత రాణి, సంగమ్మ, విజయలక్ష్మి, సి.మురళీధర్, లతా బి.విద్యాసాగర్, ఎస్.అనిత, జి.మంగు బాయి, లతా, వి.పావని, ఎన్.రమాదేవి, పి విజయ, కె.జ్యోతి శ్రీ, యు.మంజుల యు.సంధ్యా, తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న స్వామి పరిధిలో 50 గదుల పనులను పరిశీలించిన ఈవో

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానంకు సంబంధించిన 50 గదుల నిర్మాణ పనులను సోమవారం అన్నపూర్ణ కార్యనిర్వహణాధికారి, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్, మరియు ప్రజా ప్రతినిధులు ఆలయ సిబ్బంది అక్కడికి వెళ్లి జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగినది. సదరు నిర్మాణ పనులు తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశించడం జరిగినది.

# బడి ఈడు పిల్లలను బడికి పంపియ్యాలి

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు కొమురవెల్లి మండలం ఎంఈఓ బొమ్మగోని రమేష్ నేతృత్వంలో అయినాపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగా శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడు పిన్నిటి రత్నం తన ఆటపాటలతో పిల్లల తల్లిదండ్రులకు వివరిస్తూ బడి ఈడు పిల్లలను బడికి పంపీయాలని సర్కారు బడులను బలోపేతం చేయాలని మన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత బట్టలు, ఉచిత పాఠ్య పుస్తకాలు, సన్న బియ్యం భోజనం మరియు ఉన్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్య అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా మెరుగైన సౌకర్యాలు ఉత్తమ ఉపాధ్యాయులచే విద్యాబోధన ఉంటుందని ఫీజుల భారం ఉండదని విద్యార్థుల తల్లిదండ్రులకు తన మాట పాటలతో చైతన్య పరిచారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పబ్బోజు రాజమౌళి,ఎండిసయ్యద్, మెరుగు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌ను సన్మానించిన బంజారా నాయకులు

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

ఎమ్మెల్సీగా ఎన్నికై సూర్యాపేటకు విచ్చేసిన కేతావత్ శంకర్ నాయక్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి సోమవారం జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో బంజారా నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే గిరిజనులకు రాజకీయ, విద్యా, ఉద్యోగ ప్రాధాన్యత లభిస్తుందన్నారు. యావత్ బంజారా జాతి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, బంజారా నాయకులు ధరావత్ వీరన్న నాయక్, గుగులోతు నాగు నాయక్, పాతులోతు ధారా సింగ్ రాథోడ్, వాంకుడోత్ వెంకన్న నాయక్, గుగులోతు హుసేన్ నాయక్, సోమాని నాయక్, తావుర్యనాయక్, పాండు నాయక్, మోహన్ నాయక్, మహేశ్ నాయక్, హుసేన్ నాయక్ పాల్గొన్నారు.

